

చెరువుకట్ట తెగి
పోటెత్తిన పండమేరు వాగు

- రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి ఆటోనగర్, వైఎస్ఆర్ కాలనీల ఇళ్లల్లోకి నీరు
- మునిగిపోయిన వంకపారం భూముల్లో వేసిన పేదల గుడిసెలు
- నిరాశ్రయులైన వందలాది కుటుంబాలు, తడిసిపోయిన ధాన్యం, వస్తువులు
- పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించిన అధికారులు

03


18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 23 అక్టోబర్ 2024 | పేజీలు 14




# నకిలీ లీలలపై చర్యలు శూన్యం

## సీజ్ చేసి గాలికి వదిలేశారు

పెరుగుతున్న కేసులు పట్టించుకోని అధికార యంత్రాంగం

జిల్లాలో ఆర్.ఎం.పి వైద్యుల వైద్యానికి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇటీవల కాలంలో ఎలాంటి అర్హతలు లేకున్నా ఏకంగా క్లినిక్ లను ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు నిత్య పర్యవేక్షణ చేయాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం సీజ్ చేసి తమ చేతులు దులుపుకుంటున్నారు.

## సంబంధిత డాక్టర్ పై ఎలాంటి చర్యలు లేవు

ఆర్ఎంపీల వైద్యం ప్రజలకు ప్రాణ సంకటం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

వారి మీమాంస వ్యవహారంతో ప్రజల ప్రాణాలతో వారు చెలగాటం ఆడుతున్న అధికార యంత్రాంగంలో ఎలాంటి చలనం లేకపోవడంపై తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి.

**సీజ్ చేశారు వదిలేసారు..**

ఆర్ఎంపి వైద్యుడు కాస్త ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పత్తా లేకుండా పోయిన వైద్యుడి రిజిస్ట్రేషన్ తో క్లినిక్ నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

మిగతా 2లో



వరద పరిస్థితిపై
## అనునిత్యం మానిటరింగ్

- క్షేత్రస్థాయికి జాయింట్ కలెక్టర్, డీఎంహెచ్ఓ, ఆర్డీఓ, ఉద్యాన, ఇతర శాఖల అధికారులను పంపి వరద పరిస్థితులు, పునరావాస కేంద్రాల ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ : జిల్లాలో వరద పరిస్థితి, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అనునిత్యం మానిటరింగ్ చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి అనంతపురం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కి చేరుకుని ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పైనుంచి పెద్దఎత్తున

మిగతా 02



అభివృద్ధికి ఆమడ దూరంలో
## చాపర్లపల్లి గ్రామం.

ప్రాథమిక పాఠశాలలో వర్షానికి కారుతున్న పైకప్పు.

- పాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు బురద నీరు దాటాల్సిందే.
- కాలనీలకు సిసి రోడ్లు, డ్రైనేజీలు లేవు.

మడకశిర, మేజర్ న్యూస్: అభివృద్ధికి ఆమడ దూరంలో చాపర్లపల్లి గ్రామం ఉందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. మండల పరిధిలోని మనూరు పంచాయతీ ఛాపర్లపల్లి గ్రామం మండల కేంద్రానికి దూరంగా ఉండటంతో గ్రామంలో అభివృద్ధి పనులు లేక ప్రజలు

మిగతా 04

మీ కష్టం చూస్తే
## కన్నీరు వస్తోంది..

అధైర్య పడకండి.. ఆదుకుంటాం..

- వరద బాధితులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఓదార్పు..
- ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా అన్ని ప్రాంతాల్లో పర్యటన..
- నష్టపోయిన వారి వద్దకు వెళ్లి ధైర్యం చెప్పిన సునీత..
- వ్యవసాయ, జలవనరుల శాఖ మంత్రులకు ఎమ్మెల్యే సునీత ఫోన్..
- జిల్లా రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి..

రామగిరి మేజర్ న్యూస్:

అనుకోకుండా వచ్చిన భారీ వర్షం మిగిల్చిన నష్టం అంతా ఇంతా కాదని... రైతుల కష్టం చూస్తే కన్నీరు వస్తోందని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.



04



పండమేరు వంక పరిసర కాలనీలలో
## పర్యటించి పరిస్థితులను సమీక్షించిన జిల్లా ఎస్పీ

ఆయా కాలనీల వాసులు ఒక్కరూ ఇబ్బంది పడకుండా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివార్ల గుండా ప్రవహించే పండమేరు వంక వరద ప్రభావిత కాలనీలు, ప్రాంతాలలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ మంగళవారం పర్యటించారు. పండమేరు వంకకు ఆనుకుని ఉన్న కళాకారుల కాలనీ, విన్సెంట్ డీపాల్ స్కూలు ప్రదేశం, గురుదాస్ కాలనీ, టి.వి టవర్ శివారు కాలనీ, అనంతపురం-కదిరి జాతీయ రహదారిలోని పండమేరు బ్రిడ్జి, ఆటోనగర్ ప్రాంతాలను ఎస్పీ పర్యటించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఆయా కాలనీల వాసులతో మాట్లాడి వరద నీటి ఉధృతి వల్ల వారు ఎదుర్కొన్న ఇబ్బందులను. తాజా పరిస్థితుల ను అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ల ద్వారా ఆయా ప్రాంతాలలో వరద నీటి పరిస్థితులను పరిశీలించారు.

మిగతా 04




### 9వ ఏపీస్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ టోర్నీలో

# భాష్యం విద్యార్థి విజయకేతనం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: 9వ ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ లో భాష్యం స్కూల్ విద్యార్థి జి షణ్ముఖ విజేతగా నిలిచారు. విజేతలను భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ అభినం దించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు భాషా విద్యా సంస్థలు పెద్దపీటవేస్తుందని తెలిపారు. రాయలసీమ సీఈఓ అనిల్ కుమార్ అభినందించారు. భాష్యం విద్యాసంస్థల అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్, హెచ్ఎం, పిఈటిలు, పాఠశాల సిబ్బంది విజేతలను మెమొంటో, మెడల్ అందజేసి అభినందించారు.

### భూ సమస్యలపై గ్రామసభలు : తహశీల్దార్ ఫణి కుమార్



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలో 2021 2024లో తొమ్మిది గ్రామాల్లో నిర్వహించిన భూ రీ సర్వే నిర్వహించారు ఆ గ్రామంలోని భూ సమస్యలు ఉంటే ఈనెల 23వ తేదీ నుండి 25 వరకు ఆ తొమ్మిది గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ సభల్లో భూ రీ సర్వే కి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఆ గ్రామ సభల్లో ఫిర్యాదు చేయాలని తహశీల్దారు ఫణి కుమార్ తెలిపారు. 23వ తేదీన తుమ్మిగ నూరులో ఉదయం 10.30కు, ఎర్రగుంట మధ్యాహ్నం 2.30కు, అలాగే 24వ తేదీ ఉదయం బిదురు కొంతం, మధ్యాహ్నం గేనిగెర, 25వ తేదీ ఉదయం రచ్చ మర్రి, మధ్యాహ్నం గరుడ చెడు, 26వ తేదీ ఉదయం మాళ్యం, మధ్యాహ్నం ఎన్ హనుమాపురం, 28వ తేదీ ఉదయం సొల్లాపురం గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఫణికుమార్ ప్రజలకు సూచించారు.

### ఉపాధి హామీ పనులను తనిఖీ ..

### పండ్ల చెట్ల పెంపకం కింద చీని మొక్కలు నాటిన డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం బాషా



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కూడేరు గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకం కింద పీపీబీఆర్ కుడికాలువలో కంపచెట్లు తొలగింపు మరియు పూడిక తీత పనులు ను డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం బాషా మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా కృష్ణకుమార్ అనే రైతు పొలంలో, పండ్ల తోటల పెంపకం కింద చీని మొక్కలు నాటారు. కూడేరు మండల పరిషత్ కార్యాలయము నందు జరిగిన రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులు పరిశీలించారు. మన అనంతపురం జిల్లాలో కూడేరు మండలం ఉపాధి హామీ పనుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని, ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి అని, లేబర్ బడ్జెట్ ను అవరోదించాలని, ఉపాధి హామీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ తులసి ప్రసాద్, ఈసీ రవికుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, ఫీల్ అసిస్టెంట్ శిరీష, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### గంగవరం, కోనంపల్లి గ్రామాలలో

# భూ రీసర్వే గ్రామసభలు

### పాల్గొన్న తహశీల్దార్ సి.షర్మిల



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రైతుల భూ సమస్యలు భూ సర్వేలో పరిష్కరిం చడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ సి. షర్మిల పేర్కొన్నా రు. మండల పరిధిలోని మంగళవారం కోనంపల్లి, గంగవరం, గ్రామాల లో తహసిల్దార్ అధ్యక్షతన రైతులు భూమి రీ సర్వే భూ సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహించారు. సమస్యలు ఉన్న గ్రామ రైతులు భూ రీ సర్వే పరిష్కారం కోసం అర్జీలు అందజేశారు. రైతు సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తహసిల్దారు, వీఆర్వోలు, మండల సర్వేయర్లు, రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్

# విద్యా దీవెన విడుదల చేయాలి

### ఫీజులు కడితేనే పరీక్షలు రాయిస్తామని విద్యార్థులపై కాలేజీ యాజమాన్యాల ఒత్తిడిని ఆపాలి

### ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సమితి పిలుపులో భాగంగా గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ఆర్డీఓ కార్యాలయం దగ్గర అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి వినోద్ వెంకట్ నాయక్ అఖిల్ మాట్లాడుతూ గత సంవత్సరం 2018–19 విద్యా సంవత్సరం మరియు 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ 2100 కోట్లు మరియు వసతి దీవెన డబ్బులు 1400 కోట్లు పెండింగ్లో ఉన్నాయి రేపు నెల నుంచి డిగ్రీ మరియు ఇంజనీరింగ్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. గత సంవత్సరం పెండింగ్లో ఉన్న ఫీజు చెల్లిస్తేనే పరీక్షలు అనుమతిస్తామని కళాశాల యాజమాన్యులు హుకుం జారీ చేస్తున్నారు. కొంతమంది కోర్స్ అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా డబ్బులు చెల్లిస్తేనే ఇస్తామని తెగేసి చెబుతున్నారు. దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు విడుదల చెయ్యాలని, ఈ ఫీజులు వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థులు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు స్వీకారం చుడుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి శివమణి, సహాయ కార్యదర్శి మధు, పట్టణ నాయకులు వినోద్, మనోజ్, శ్రీకర్, భాస్కర్, రాజేష్, రోహిత్, శ్యామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ రాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తిగా నియమితులైన చల్లా గుణరంజన్ రావును కలిసిన ఏపీ రాష్ట్ర బిజెపి నాయకుడు దేరంగుల ఉదయ్ కిరణ్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా చల్లా గుణరంజన్ రావు నియమితులు అవుతున్న సందర్భాన్ని పురస్క రించుకొని జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు, ఏపి రాష్ట్ర బిజెపి నాయకుడు దేరంగుల ఉదయ్ కిరణ్ న్యాయమూర్తిని వారి కార్యాలయంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత న్యాయ స్థానం లో మంచి తీర్పులతో పేరు ప్రఖ్యాతులు గడించాలని వారు ఆకాంక్షించారు.

# నకిలీ లీలలపై చర్యలు శూన్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో సూర్య దినపత్రిక వరుస కథనాలను ప్రచురించింది. దినపత్రికలు వార్తలు రాస్తే తప్ప ఆ వైపుగా అధికార యంత్రాం గం చర్యలు తీసుకోకపోవడం జిల్లాలోని అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనం. జిల్లా వ్యాప్తంగా ఇష్టానుసారంగా ఆర్ఎంపీ లు తమ ఇష్టమైన వైద్యంతో ప్రజల ప్రాణాలను తీస్తున్న సంబంధిత అధికారులు మాత్రం వాటిని కట్టడి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనికి నిదర్శనంగా బుక్కరాయ సముద్రంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో తమ మొద్దు నిద్రను వీడి అధికారులు అప్పటికప్పుడు ఆయా కేంద్రాలను సీజ్ చేసి అక్కడితో తమ చేతులు దులుపుకున్నారు. సాధారణంగా ఇలాంటి వ్యవహారం కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా వెనుకడుగు ఎందుకు వేస్తున్నారు అనేది ప్రధాన ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇలాంటి వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదు. దొంగ వ్యవహారంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన అధికారులు ఆ వైపుగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో వారికి తమ వాటా అందుతున్న నేపథ్యంలోనే వారు ఆయా అనధికారిక క్లినిక్ లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ విమర్శిస్తున్నారు.

### వైద్యుడిపై చర్యలు శూన్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్గా 8 నెలలుగా కనిపించకుండా పోయిన సాత్విక్ అభిషేక్ పేరుతో ఏకంగా గుత్తిలో ఓ ఆర్ ఎం పి క్లినిక్ నిర్వహిస్తున్నాడు. క్లినిక్ ను సీజ్ చేశారు. కానీ 8 నెలలుగా ఆసుపత్రికి హాజరు కాకుండా ఆతని రిజిస్ట్రేషన్ తో ఆర్ఎంపి వైద్య సేవలు అందిస్తున్న నేపథ్యంలో సంబంధిత వైద్యుడిపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేయడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పెద్దలు మాత్రం అతనిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు సరెండర్ చేశామని అబద్దాల చెబుతూ కాలాన్ని గడిపేస్తున్నారు. అతనికి సంబంధించి ఇప్పటివరకు కనీసం నోటీసులు కూడా జారీ చేయకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారాన్ని నడిపిస్తున్నారని తీవ్రస్థాయిలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పలువురు అధికార యంత్రాంగంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి తరుణంలో సంబంధిత వైద్యుడిపై చర్యలు తీసుకుంటారా లేక అతనిపై తమకు ఉన్న ప్రేమ (డబ్బుల వ్యవహారం) తో అతనిని రక్షించే ప్రయత్నం చేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి సమయంలో జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా నిర్వహిస్తున్న అనేక ఆర్.ఎంపీ క్లినిక్ లు పూర్తిగా అనధికారికంగా కొనసాగుతున్నాయని విమర్శిస్తున్నారు. వైద్యం వికటించి మరణాలు, వైద్యం వికటించడంతో తీవ్ర అనారోగ్య పాలవుతున్న రోగుల ద్వారా వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్పటికప్పుడు దాడులు నిర్వహించడం సీజ్ చేయడం తర్వాత వదిలివేయడం ఈ వ్యవహారం రోజువారి తంతుగా మారింది. వారిపై కేసులు పెట్టడం అనధికారికంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోకపోవ డంతో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని, సంబంధిత అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వరద పరిస్థితిపై అనునిత్యం మానిటరింగ్

▸▸ మొదటి పేజీ తరువాయి

వరద రావడంతో అనంతపురం అర్బన్, రూరల్, రాప్తాడు, ఆత్మకూరు, ఉప్పర పల్లి, జగనన్న కాలనీ, ఆటోనగర్, విన్సెంట్ డీ పాల్ స్కూల్, పండమేరు పరిధిలోని ప్రాంతాల్లో వరద నీరు చేయడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయికి జాయింట్ కలెక్టర్, డీఎంహెచ్ఓ, ఆర్డీఓ, ఉద్యాన, ఇతర శాఖల అధికారులను పంపి వరద పరిస్థితులు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పనపై చర్యలుకు ఆదేశాలిచ్చారు. ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ రిక్వెస్ట్ చేయడంతో కర్నూలు నుంచి రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అనంతపురంకు మంగళవారం మధ్యాహ్నానికి చేరుకొన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వరదనీరు అనంతపురం జిల్లాలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతం వరకు వెళ్తుందనే అంశంపై మ్యాప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను మైనర్ ఇరిగేషన్ అధికారుల నుంచి తెలుసుకుని పలు సూచనలను జారీ చేశారు. ఉద్యాన పంటల నష్టాల వివరాల నివేదికను తెప్పించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహా రావుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, డిటిసి వీర్రాజు, సిపిఓ అశోక్‌కుమార్, డిపిఎం ఆనంద్, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, డిఎంహెచ్ఓ డా. ఈబీ. దేవి, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గొర్రెలు, మేకలలో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో 1374జీవాలకు, గుండ్ల పల్లి గ్రామంలో 1637 జీవాలకు నట్టల నివారణ మందు మంగళ వారం త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం సర్పంచ్ మారుతి రెడ్డి, స్థానిక నాయకులు, గొర్రెల కాపరులు మరియు పశు వైద్య సిబ్బంది మారుతి మరియు చంద్ర పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గొర్రెలు లేదా మేక శరీరంలో నట్టలు లేదా నులిపురుగులు ఉన్నట్లయితే పెరుగుదల క్షీణిస్తుంది, విరేచనాలు అవుతాయి, పాల ఉత్పత్తి తగ్గిపోతుంది, తద్వారా పిల్లల మరణాలు ఎక్కువ అవుతాయి, వెంట్రుకలు నిక్క బడుచుకొని చూడటానికి అంద విహీనంగా ఉంటాయి. సులభంగా వ్యాధుల బారిన పడతాయి, కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తాయి, చూలు నిలవకపోవడం, ఈసుకుపోవడం (అబార్షన్లు) సంభవిస్తాయి. కనుక నట్టల నివారణ మందు గొర్రెల కాపర్లు అందరూ తాపించుకొనవలెను తెలిపారు.

### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను అనంతపురం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం నగరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పయ్యావుల కేశవ్ కు పుష్పగుచ్ఛం అందజేశారు.

## చెరువుకట్ట తెగి పోటెత్తిన
# పండమేరు వాగు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అకస్మికంగా కురిసిన అధిక వర్షాలతో పండమేర వాగు పై ప్రాంతంలోని చెరువు కట్టలు తెగిపోవడంతో వరద నీటి ప్రవాహం పోటెత్తింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు వరద ప్రవాహం తగ్గలేదు. ఈ ప్రవాహంకు పండమేరుకు ఇరువైపులా వాగు లోతట్టు ప్రాంతాలైన కళాకారుల కాలనీ, ఆటోనగర్, ఉప్పరపల్లి సమీపంలోని వైఎస్ఆర్ కాలనీల్లో వందలాది ఇళ్లల్లోకి వరద నీరు చేరి ముంపునకు గురయ్యాయి. ఒక్కసారి పై నుంచి వరద నీరు పోటెత్తడటంతో లోతట్టు కాలనీ ప్రజలకు భయందోళనలకు గురై ఇళ్లను వదలివేసి పిల్లలు, కుటుంబ సభ్యులతో తీసుకుని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఉదయం అధికారులు ముంపుకు గురైన కాలనీల్లో అధికారులు పర్యటించి వీరనాగమ్మ ఆలయం, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలల్లో వరద బాధిత పునరవాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లోకు ముంపుకు గురైన ప్రజలను తరలించి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన వసతిను కల్పించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు.

**మునిగిపోయిన వేలాది పేదల గుడిసెలు**

పండమేరు వాగు ఉధృతితో టివి టవర్ సమీపంలోని అంబేద్కర్ కాలనీ పేరుతో కొందరు నాయకులు వంకపొరం భూముల్లో పేదలతో వేయించిన గుడిసెలు పూర్తిగా మునిగిపోయాయి. గుడిసెల్లోని వస్తువులు, బట్టలు, బియ్యం, తదితర నిత్యవసర సరుకులు మునిగిపోయాయి. పై ఉన్న చెరువు కట్టలు తెగిపోవడంతో వాగు ఉధృతితో తాము తీవ్ర భయందోళనకు గురయ్యాయమని గుడిసెలు వేసుకున్న పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలతో కలసి సురక్షిత ప్రాంతాల్లో తల దాచుకుంటున్నామని, ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఉప్పరపల్లి సమీపంలోని నివాస యోగ్యానికి అనుకూలంగా లేని వంకపోరం భూముల్లో ఓ సంఘం నాయకుడు వందలాది నిరుపేదలతో వేయించిన వందలాది గుడిసెలు నిండా మునిగిపోయాయి. వాగు ప్రవహంతో గుడిసెల్లోని ముందుగానే సురక్షిత ప్రాంతాల్లోకి వెళ్లిపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలియజేశారు. ఆ సంఘం నాయకుడు పేదలతో డబ్బులు వసూలు చేసి వరదలు వస్తే ముంపునకు గురౌతాయని,కనీస అవగాహన లేకుండా గుడిసెలు వేయించి పేదల జీవితాలతో చెలగాటడటంతో ఈ రోజు ఈ పరిస్థితి నెలకొందని పలువురు ప్రజలు తెలియజేశారు.

**వరద ప్రవాహంకు గురయ్యే ప్రాంతాల్లో వేసిన గుడిసెలను తొలగిస్తాం**

అనంతపురము రూరల్ మండలం పండమేరు వాగు ఉధృతితో రూరల్ పరిధిలోని ఆటోనగర్, ఉప్పరపల్లి వైఎస్ఆర్ కాలనీల్లో దాదాపు 230 ఇళ్లు నీట మునిగాయి. నేటి నుంచి ఆ ప్రాంతాల్లో ప్రజలకు జరిగిన ఆస్థి నష్టాన్ని అంచనా వేస్తాం. ఇప్పటికే ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించి భోజనం, వైద్య వసతులు కల్పిస్తున్నాం. వీటితో పాటు ఉప్పరపల్లి సమీపంలోని వంకపోరం భూముల్లో పండవమేరు వాగు ప్రవాహంకు అడ్డంగా వేసిన గుడిసెలను తొలగించామని, ఆ ప్రాంతంలో ముంపునకు గురయ్యే మిగిలిన గుడిసెలను తొలగిస్తాం.

**-మోహన్ కుమార్, తహశీల్దార్**

## భారీగా కురిసిన వర్షానికి మాల్యం వేదావతి హగిరి రోడ్డు బంద్



**కణేకల్లు, మేజర్ న్యూస్ :** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మాల్యం వేదవతి హగిరి రోడ్డు పైన నీళ్లు ప్రవహిస్తున్నాయి. వాహనదారులకు రాక పోవుటకు దారి రోడ్డు ప్రమాదకరంగా ఉంది. కావున ప్రజలు ఎవరు దారి పై రాకపోకలు నిలిపివేసినట్లు తహశీల్దార్ ఫణి కుమార్ తెలిపారు. గత రెండు నెలల్లోనే ఈ రోడ్డు సుమారు ఐదు సార్లు కొట్టుకోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు యుద్ధ ప్రాతిప దికన పైపుల మీదకు మట్టి వేసి యధావిధిగా రోడ్డును ప్రారంభించారు. సోమవారం కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్డు కొట్టుకుపోయి గుంతలు పడడంతో వాహనదారులకు రోడ్డు ప్రమాదకరంగా మారింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాల్యం వేదవతి హగరి మీద శాశ్వత కాజువై నిర్మించేలా చేరలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి పనులకు వెళ్లకుండానే
# సొమ్ములు దోచేశారు
### ఉరవకొండలో సామాజిక తనిఖీ ప్రజావేదిక



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులకు వెళ్లకుండానే మండలంలోని కొన్ని గ్రామాల్లో భూస్వాములు, వ్యాపారులు, బెంగళూరు, హైదరాబాదు ఇతరత్రా పట్టణాల్లో ఉన్న వారితో పాటు వలసలకు వెళ్లిన వారిని కూలీలుగా మార్చి వారి పేరు మీద ఉపాధి సిబ్బంది రూ లక్షల్లో ప్రభుత్వ ధనాన్ని నొక్కేసినట్లు సామాజిక బృందం సభ్యులు తేల్చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఏడాది పాటు జరిగిన ఉపాధి పనులకు సంబంధించి 13 రోజులపాటు సామాజిక బృందం సభ్యులు తనిఖీ చేశారు. తనిఖీలో వెల్లడైన అంశాలు, లోపాలను గ్రామ సభ దృష్టికి తీసుకొచ్చి అక్కడ బహిర్గతమైన అక్రమాలను ప్రజావేదిక లో అధికారుల సమక్షంలో వెల్లడించారు. రాయింపల్లి గ్రామంలో ఉపాధి పనులకు వెళ్ళని 36 మంది కూలీల పేరుతో గడచిన ఒక్క ఏడాదిలో రూ.5లక్షలకు పైబడి దోచేసినట్లు తెలిసింది. అంగన్వాడి సహాయకులు, గ్రామ వాలంటీర్లు, గ్రామాల్లో కనీసం నివాసాలు కూడా లేని వారి పేర్లతో కూలీ డబ్బులు తినేశారు. సదరి గ్రామంలో గత నాలుగేళ్లలో ఎన్నడూ గ్రామసభ జరగలేదంటే గత ప్రభుత్వ హయాంలో ఉపాధిలో భారీగానే ప్రభుత్వ సొమ్ములు కాజేసినట్లు తేటతెల్లమవుతోంది. కొన్ని పంచాయతీల్లో ఫారం పాండ్ పనులు చేయకుండానే చేసినట్లు రికార్డులు, ఎం. బుక్కులు సృష్టించి ఉపాధి నిధులు పక్కదారి పట్టినట్లు బహిర్గతమైంది. ఉపాధి పనుల్లో అక్రమంగా దోచేసిన ప్రతి పైసా అక్రమార్కుల నుంచి రికవరీ చేస్తామని విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, డ్వామా పిడి సలీం భాషా ప్రజా వేదికలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియం కోనయ్య, ఎస్ఆర్పి లక్ష్మీనారాయణ, ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఉపాధి అధికారులు, సిబ్బంది, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు ఉద్యాన పంటలలో
# తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ అధిక వర్షాలకు ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు సూచించారు అనంతరం అధికారి మాట్లాడుతూ ముఖ్యంగా వర్షం ఆగిన తర్వాత సాధ్యమైనంతవరకు వరద నీటిని తోట నుంచి వెలుపలకు పంపి భూమి ఆరే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అరటిలో అధిక తేమ కారణంగా సిగటోక ఆకుమచ్చ తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు దీని నివారణకు ప్రొపికొనజోల్ 1 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి జిగురు మందుతో పిచికారి చేయాలని తెలియజేశారు. దుంప కుళ్ళు ఆశించిన మొక్కలకు గుర్తించి 25 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ లీటర్ నీటిలో కలిపి మొదలు తడిచేలా పోయాలని తెలియజేశారు. అదేవిధంగా ముంపు నీరు పోయిన వెంటనే ఆకులు గెలలు తడిచేలా 13:0:45 లేదా 0:0:50 ను 5 గ్రాముల లీటర్ నీటిలో కలిపి మూడు రోజుల వ్యవధిలో మూడు పర్యాయాలు పిచికారి చేయాలని కోరారు. ఆకులు లేత గెలలపై ఐదు గ్రాముల సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లీటర్ నీటిలో జిగురు మందుతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే టమాటా మరియు మిరప పంటలకు ఆకు మచ్చ, కాయ కుళ్ళు, బూజు తెగుళ్ళ ఉధృతి అధికంగా ఉంటుంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా లీటరు నీటికి 2.5 గ్రామ్స్ సాఫ్ మందును కలిపి రెండుసార్లు పిచికారి చేయాలి మరియు వేరుకుళ్ళు ఆశించిన పంట పొలాలలో కాపర్ ఆక్సిక్ క్లోరైడ్ 30 గ్రాములు లేదా కార్బన్ డా జిమ్ 10 గ్రాములు చొప్పున 10 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్ని మొక్కల మొదలలో పోయాలని సూచించడం జరిగింది. ఈ విధంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి పండ్లతోటలు మరీ కూరగాయల పంటలను కాపాడుకోవచ్చని బెలు గుప్ప మండల ఉద్యాన రైతులకు క్షేత్రస్థాయిలో పర్యటించి సూచించడం జరి గింది. ఇందులో గ్రామ రైతులు ఆర్ఎస్కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన సర్పంచ్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు నూతన ఎస్సైగా బాధ్య తలు చేపట్టిన మక్బుల్ భాషను మంగళవారం తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాం క్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న శాంతి భద్రతలు, పలు విషయాలపై చర్చించారు. మండ లంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావా లని అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని శాంతి భద్రతల విషయంలో అందరూ సహకరించాలని ఎస్సై తెలిపారు. సర్పంచ్ తో పాటు వెంకట ప్రసాద్, గఫూర్ ఖాన్, యాద గిరి, వేమయ్య తదితరులున్నారు.

## కేరళ సీఎంకు విలువలబడి విద్యార్థులు సేకరించిన వరదసాయం అందజేత



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలో విలువలబడి విద్యార్థులు వయనాడు వరదబాధితుల కోసం సేకరించిన సహాయాన్ని త్రివేండ్రంలో కేరళ ముఖ్య మంత్రి పినరయి విజయన్ సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ గాయకుడు లెనిన్‌బాబు మంగళవారం అందించారు. మండలవ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ మండలంలో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు విలువలు, మహిళలపట్ల,పెద్దల పట్ల గౌరవం నేటిసమాజంలో మంచి నడవడికలు నేర్పించడంలో భాగంగా విడవలబడులను ఏర్పాటు చేసింది. ఆ విలువల బడులోని విద్యార్థులు కేరళవరద బాధితులకోసం సేక రించిన ఇరవై వేలు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్‌బాబు కేరళ ముఖ్యమంత్రికి అందించారు. వయనాడు వరదబాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ లోను దూర ప్రాంతమైన అనంతపురం జిల్లా కుందుర్పి మండల విలువలబడి విద్యార్థులు పంపిన విరాళం పట్ల విజయన్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద దం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం విలువల బడుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎంతగానో అభినందించారని లెనిన్‌బాబు తెలిపారు.

## ఉదిరిపికొండలో ఉచిత న్యాయ సేవ సదస్సు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం, ఉదిరిపికొండ తాండ గ్రామ పంచాయతీలో మంగళవారం ఉచిత న్యాయ సేవ సదస్సులు జరిగినవి. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి వర ప్రసాద్ యాదవ్ ఉదిరిపి కొండ తాండ గ్రామాన్ని సందర్శించి ఎస్సీ ఎస్టీ వారికి అందుతున్న ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. రెవెన్యూ, మున్సిపాలిటీ, లేబర్ కోర్టు కేసులు, కుటుంబ తగాదా కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ తగాదాలు, మోటర్ వాహన యాక్సిడెంట్ పరిహారపు కేసులు, లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గము నందు కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలియజేశారు. ఉచిత న్యాయ సహాయము కొరకు షెడ్యూల్డ్ కులము లేక తెగకు చెందినవారు. అవిటి వారు, మతి సమితం లేని వారు, స్త్రీలు, పిల్లలు, కుల వైశ్యామ్యాలు, హింసకాండ, భూకంపాలు తదితర విపత్తులలో చిక్కుకున్నవారు. పారిశ్రామిక కార్మికులు బాల నేరస్తులు వార్షిక ఆదాయం మూడు లక్షలు మించకుండా వున్నా బీసీ, ఓసి లు ఉచిత న్యాయ సహాయము పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి శివప్రసాద్ యాదవ్, కూడేరు ఎంపీడీవో, కుల్లాయి స్వామి, తహసిల్దార్ మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్, ఎస్టీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలకు రెమా చర్చిలో ఆశ్రయం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పండమేరు వాగు ఉధృతితో మంగళవారం నగర శివారులోని ముంపుకు గురైన కళాకారుల కాలనీలో దాదాపు 400 కుటుంబాల ప్రజలకు స్థానిక రేమా చర్చిలో పాస్టర్ మనసే ఆధ్వర్యంలో ఆశ్రయం, వసతి సౌకర్యాలు కల్పించారు. తెల్లవారుజామున 3గంటల సమయంలో ఉన్న ఫలంగా కళాకారుల కాలనీలో వరద నీరు ఉధృతితో ఇళ్లల్లోకి వచ్చి మునిగిపోవడంతో వెంటనే ఆ కుటుంబాల ప్రజలకు రేమా చర్చికి తీసుకువచ్చి ఆశ్రయం కల్పించడం జరిగిందని తెలిపారు. చర్చిలో నిరాశ్రేయులకు జెడ్పి రిటైర్డ్ సూపరింటిండెంట్ ఇశ్రాయేలు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించారని పాధర్ మనసే తెలిపారు.

# గ్రామాభివృద్ధికి కసరత్తు

## -నేడు గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధి పై స్థానిక ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి దృష్టి సారించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధి నిర్వీర్యమైంది. దీంతో కూటమి ప్రభుత్వం మొదటగా గ్రామ పంచాయతీల అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు ప్రత్యేక చొరవతీసుకుంది . ఇందులో భాగంగా గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం, పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం కోసం గ్రామ పంచాయతీలకు ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పెద్ద వడుగూరు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. అలాగే మండల పరిధిలోని కొండూరు, వీరన్న పల్లి, కొట్టాలపల్లి గ్రామాలలో నేడు బుధవారం ఉదయం 9గం నిర్వహించనున్న గ్రామ సభలో పాల్గొననట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి పెద్ద వడుగూరు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు,టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు హాజరుకావాలని తెలిపారు.

# కరుట్లపల్లిలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమం

## మండల ఇన్చార్జి తహశీల్దార్ మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ కరుట్ల పల్లి గ్రామమునందు మంగళ వారం స్థానిక గ్రామ ఆంజనేయ స్వామి కట్టపై రెవెన్యూ అధికారులు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జ్ తహశీల్దార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ రి సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని తెలుపుతూ అక్కడ వచ్చిన గ్రామ ప్రజల నుండి రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, రి సర్వే డిటి ప్రసాద్, మండల సర్వేయర్ గ్రామ విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, సచివాలయం సిబ్బంది, తిమ్మాపురం, నారాయణపురం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజలు గ్రామ సమస్యలనుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# పండమేరు వంక పరిసర కాలనీలలో పర్యటించి పరిస్థితులను సమీక్షించిన జిల్లా ఎస్పీ

▸▸ మొదటి పేజీ తరువాయి



పండమేరు వంక పరిసర కాలనీలు, ప్రాంతాలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఎస్పీ, సి.ఐ లకు సూచించారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ లు వెళ్లారు.





# మీ కష్టం చూస్తే కన్నీరు వస్తోంది..

▸▸ మొదటి పేజీ తరువాయి

సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. చాలా చోట్ల చెక్ డ్యాములు, కల్వర్టులు తెగిపోయాయి. దీంతో ఈ నీరంతా పంట పొలాలు, రోడ్లలో పొంగిపొర్లింది. వేలాది ఎకరాల్లో వరి, వేరుశనగ, టమోటా, ద్రాక్ష వంటి పంటలకు నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న పరిటాల సునీత ఉదయం నుంచి సహాయక చర్యలను పర్యవేక్షించారు. వెంకటాపురం నుంచి బయట ప్రాంతాలకు వచ్చేందుకు ఉన్న మూడు రహదారుల్లో పెద్ద ఎత్తున వరద నీరు ఉండటంతో బయటికి రాలేకపోయారు. వరద ప్రవాహం కాస్త తగ్గిన తర్వాత పరిటాల సునీత వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం ఆస్తి నష్టం పై ఆరా తీశారు. ముందుగా రామగిరి మండలం, పోలేపల్లి, అక్కంపల్లి, కుంటిమద్ది, శ్రీహరిపురం గ్రామాల పరిధిలో భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ, వరి పంటలను పరిశీలించారు. బాధితులతో వివరాలడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి పంట నష్టం వివరాలు తీసుకెళ్లారు. రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కనగానపల్లి మండలం దాదులూరు గ్రామ సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. దాదులూరు పోతలయ్య స్వామి ఆలయంలోకి కూడా పెద్ద ఎత్తున నీరు చేరడంతో ఆ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. మామిళ్లపల్లి నుంచి కనగానపల్లికి వెళ్లు రహదారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో బోల్తా పడిన టమోటా వాహనాన్ని పరిశీలించి ఎవరికైనా ఏమైనా జరిగిందా అంటూ ఆరా తీశారు. కనగానపల్లి చెరువు తెగిపోవడంతో.. పెద్ద ఎత్తున వరి పంట నీట మునిగింది. చెరువుతోపాటు పంట నష్టపోయిన ప్రాంతాన్ని సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుతో ఫోన్ లో మాట్లాడి చెరువు మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి మరమ్మతులకు ఆదేశాలిచ్చారు. ఆ తర్వాత రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ పరిధిలోని పండమేరు వాగు ఉధృతికి నీట మునిగిన కళాకారుల కాలనీ, జగనన్న కాలనీ, సద్గురు కాలనీలలో జిల్లా జాయింట్ కలెక్టర్, అధికారులతో కలసి పరిటించి.. సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అనుకోకుండా వచ్చిన వర్షాల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని కచ్చితంగా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తామన్నారు. అధికారులు అంతా క్షేత్రస్థాయికి వెళ్లి పంట నష్టం అలాగే ఆస్తి, పశు నష్టాన్ని అంచనా వేయాలన్నారు. ఇప్పటికే మంత్రుల దృష్టికి జరిగిన నష్టాన్ని తీసుకెళ్లామని వారు కూడా ఆదుకునేందుకు సానుకులంగా స్పందించారని వివరించారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి అధికారులంతా క్షేత్రస్థాయిలోనే ఉండి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించార న్నారు. అక్కడ వారికి అవసరమైన ఆహారం కూడా అందుబాటులో ఉంచారని వివరించారు. అంత పెద్ద ఎత్తున జరిగిన నష్టం వెనుక గత ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. కాలువలు, చెరువులు మరమ్మతులు చేయకపోవడం వలన అలాగే వాటిల్లో పిచ్చి మొక్కలు పెరిగి నీటి ప్రవాహాలకు అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. కచ్చితంగా ఈ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

# కళ్ళు లేని కబోది గోరంట్ల మాధవ్..

**సూపర్ సిక్స్ పథకాల అమలును ఓర్వలేకనే ఆరోపణలు**

**నీ చండాలం చూడలేక ప్రజలు ఏనాడో ఛీత్కరించారు...**

**వైసిపి నాయకుల భాషతో విసిగిపోయిన ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారు...**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్‌కు దిక్సూచిలు...**

**మాధవ్ మరోసారి పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే మూల్యం తప్పదు**

**జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ హెచ్చరిక**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలలో ప్రధాన హామీ అయిన సామాజిక పింఛన్ల పెంపు చేసాం. అదేవిధంగా మెగా డీఎస్సీ ప్రకటించాం.. దీపావళి పర్వదినానికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయబోతున్నాం.. అమ్మ ఒడి అమలు ప్రక్రియ ప్రారంభం కాబోతోంది. నూతన మద్యం పాలసీ తో నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చాము. అమరావతి నిర్మాణానికి అడుగులు వేసాం. ఇలా ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఐదు నెలల వ్యవధిలోనే పూర్తి చేస్తూ ప్రజా మన్ననలు పొందుతుంటే ఓర్వ లేని లెవెన్ రెడ్డి ఫాలోవర్ మాధవ్ అక్కసు వెళ్లగక్కుతున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టిసి వరుణ్ అన్నారు. గోరంట్ల మాధవ్ మతిభ్రమించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అమలవుతుంటే వాటిని చూడలేని కళ్ళు లేని కబోది గోరంట్ల మాధవ్ అని మండిపడ్డారు. ఈయన చండాలం చూడలేక ప్రజలు ఏనాడో మూలన కూర్చోబెట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కాకముందే కనీ విని ఎరగని స్థాయిలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారు. చంద్రబాబు నాయుడు అనుభవం.. పవన్ కళ్యాణ్ నిజాయితీ గల పరిపాలన వల్ల ఇక వైసిపి అడ్రస్ రాష్ట్రంలో గల్లంతే అన్న ఆందోళన మాధవ్ లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తలకింద తపస్సు చేసిన వైసీపీని ప్రజలు మరోసారి నమ్మే పరిస్థితి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిక్సూచి లాంటివారని.. అలాంటి వారిని నోటికొచ్చినట్లు విమర్శిస్తే జన సైనికులతో పాటు ప్రజల ఆగ్రహానికి గురై మాధవ్ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి విమర్శిస్తే ఖబడ్దార్ మాధవ్ అంటూ వరుణ్ ఘాటుగా హెచ్చరించారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో చాపర్లపల్లి గ్రామం

▸▸ మొదటి పేజీ తరువాయి

తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా కాలనీలో 80 కుటుంబాలు నివసిస్తున్న ఆ కాలానికి సిసి రోడ్లు కానీ డ్రైనేజీ వ్యవస్థ గాని లేకపోవడం అధికారుల నిర్లక్ష్యం వైఖరికి నిదర్శనం. ప్రభుత్వాలు మారిన ఆ గ్రామం తలరాత మారేలాగా లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రధానంగా ఉపాధి అవకాశాలు లేక గ్రామ ప్రజలు, యువత వలసలు వెళ్లడంతో ఆ గ్రామంలో వయసు మళ్లీనా ముసలి వాళ్ళు మరియు తాళాలు వేసి న ఇల్లులే దర్శనం ఇస్తాయి. . ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చినుకు పడితే చాలు పాఠశాల ఆవరణలో నీరు నిలబడడంతో ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ మురుగు నీరు వలన విష జ్వరాలు సోకే ప్రమాదం



లేకపోలేదు. అదేవిధంగా పాఠశాల పైకప్పు కూడా పెచ్చులు పెచ్చులు రాలడంతో విద్యార్థులకు ఏ క్షణాన ఏం జరుగుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వర్ణనానితం. వర్షాకాలంలో అయితే విద్యార్థుల అవస్థలు అంతా ఇంతా కాదు కారుతున్న ఆ గదిలోనే చదువుకోవాల్సిన అధ్వానమైన పరిస్థితి విద్యార్థులది. అకాల వర్షాలకు రోడ్డు పక్కన ఉన్న పెద్ద పెద్ద గుంతలలో వర్షపు నీరు చేరి,అక్కడే రోజుల తరబడి నిలబడదంతో ఆ మరుగు నీరు దుర్వాసన వెదజల్లుతోందని , తద్వారా ప్రజలకు విష జ్వరాలు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కాలనీలకు సిసి రోడ్లను ఏర్పాటు చేసి,డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు అధికారులను ఎన్నిసార్లు కోరిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు



వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి,గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.



### కాలని వాసి శ్రీనివాస్ మాట్లాడుతూ..

కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ లేక రోడ్లపై కురుస్తున్న వర్షాలకు ఇప్పటికీకంగా కురుస్తున్న వర్షాలకు విపరీతంగా గడ్డి పెరిగింధని తద్వారా దోమలు పెరిగి విష జ్వరాలు సోకి కాలనీవాసులు ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు.



### కాలని వాసి గాయత్రి మాట్లాడుతూ..

గత పద హైదు సంవత్సరాల నుండి కాలనీకి సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ నీరు అక్కడే నిలబడదంతో చుట్టుపక్కల వారితో ప్రతి రోజూ గొడవలు పడుతున్నామని గాయత్రి తెలిపారు.

## గోరంట్ల మాధవ్..నోరు అదుపులో పెట్టుకో..!

**- గోరంట్ల మాధవ్ పై మండిపడ్డ... ఎమ్మెల్యే బండారు శ్రావణి**




గార్లదిన్నె మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్,ఎమ్మెల్యే బాలకృష్ణ ల పై మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలు ను శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ.... అధికారం కోల్పోతేనే పిచ్చి పట్టి మాట్లాడుతున్న గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో నువ్వు హిందూపురం పార్లమెంటుకు ఏం చేసావో చెప్పాలని,నువ్వు చేసిన అవినీతి అక్రమాల వల్లనే కనీసం నీకు 2024 లో వైసిపి టికెట్ కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలలో ఏ రోజు బయటికి వచ్చి ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడిన సంఘటనలు లేవని, ఇప్పుడు వచ్చి మాట్లాడే అర్హత మీ పార్టీ నాయకులకు కానీ మీ అధినేత కానీ లేదని,వైసిపి పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు.ఇలాంటి నిందలు మోపి అభివృద్ధికి అడ్డుపడాలని చూస్తే సహించబోమని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భయానక వాతావరణంతో ప్రజలు ఆందోళన చెంది,వైసీపీ ని చిత్తుగా ఓడించిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో మహిళలు,బాలికల పై జరుగుతున్న అఘాయిత్యాల పై ప్రభుత్వం వెంటనే నిందితులను అరెస్టు చేసి,కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు.రాష్ట్రంలో మహిళలు,బాలికల ఎలా కాపాడుకోవాలో మా ప్రభుత్వానికి తెలుసని ఆమె అన్నారు .

## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



అనంతపురం మేజర్ న్యూస్ : భారీ వర్షం కురిసిన దృష్ట్యా నగరం శివారు ప్రాంతంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పర్యటించారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరదనీరు రావడంతో మంగళవారం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, జగనన్న కాలనీ, ఆటోనగర్, విన్సెంట్ డీ పాల్ స్కూల్ తదితర ప్రాంతాల్లో జాయింట్ కలెక్టర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వారికి అవసరమైన ఆహార పొట్లాలను, నిత్యవసర వస్తువులు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సోమలాపురం వంకను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురం ఉపాధి హామీ వంకను కళ్యాణదుర్గం ఆర్డీవో, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మంగళవారం తాసిల్దార్ అనిల్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామస్తులు తో అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్, వీఆర్వోలు వినయ్ కుమార్ రెడ్డి, శివరాజ్, రఘు, వీఆర్ఏలు పనిరాజ్, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ జ్యువెలర్స్ ప్రారంభించిన హీరో నాగార్జున...

**- అభిమాన హీరోని చూసేందుకు భారీగా హాజరైన అనంత ప్రజలు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారతదేశంలోనే అతిపెద్ద, అత్యంత విశ్వసనీయమైన




ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ ఈరోజు అనంతపురంలో 80 అడుగుల రోడ్, సూర్య నగర్ వద్ద తమ సరికొత్త షోరూము ప్రారంభించింది. బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున ఈ షోరూమ్ను ప్రారంభించారు. సూపర్ స్టార్ ని చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ షోరూమ్ లో కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క వివిధ కలెక్షన్ల నుండి విస్తృతమైన డిజైన్లు ప్రదర్శిస్తున్నారు. కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ.. కళ్యాణ్ జ్యువెలర్స్ తో నాకున్న సుదీర్ఘ అనుబంధం పట్ల నేను సంతోషంగా ఉన్నాను. ట్రస్ట్ ఈజ్ ఎవ్రీథింగ్ అనే కంపెనీ లక్ష్యం కు అనుగుణంగా వారు చూపుతున్న నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలుపుతుంది. ఈ రోజు మీ అందరినీ కలుసుకునే అవకాశం లభించినందుకు నేను థ్రిల్ గా ఉన్నానన్నారు.

# భారీ వర్షాలతో నిలిచిన రాకపోకలు..

**- పలు వాహనాలు దారి మళ్లింపు..**



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు- ధర్మవరం ప్రధాన రహదారిలో కొత్తచెరువు మండల పరిధిలోని సత్య సాయి వాటర్ సప్లై పంపు వద్ద వంగ పేరు నది ఉధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కిలోమీటర్ల మేర ఆ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. నది ఉధృతి కొనసాగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. అంతవరకు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది నదిని దాటడానికి ఎవరిని అనుమతించలేదు. అంతేకాక కొత్తచెరువు నుండి పెనుగొండకు వెళ్ళు రహదారిలో, రైల్వే బ్రిడ్జి వద్ద నీ రు చేరడంతో రహదారిలో రాకపోకలు నిలిచి పోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పెనుగొండకు వెళ్ళు వాహనాలన్నింటిని మామిళ్ళకుంట క్రాస్, జగరాజు పల్లి మీదుగా పెనుగొండ ప్రదాన రహదారిలోకి వెళుతున్నారు. పుట్టపర్తి నుండి అనంతపురానికి వెళ్లి వాహనాలను దారి మళ్లించి జగరాజు పల్లి ,పెనుగొండ మీదుగా అనంత పురానికి బస్సులను నడిపారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, ప్రైవేటు వాహనాలు పలువురు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. వంగ పేరు నది సమీప గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. అంతేకాక మండలంలో కురిసిన భారీ వర్షానికి వేరుశనగ వరీ మొక్కజొన్న, బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. పలుచోట్ల కోతకొచ్చిన వరి పంట వర్షానికి తడిసి నేలకొరిగింది . మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీరామ్ రెడ్డి వరి పంట పూర్తిగా నేల కొరిగింది. వంట పూర్తిగా దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిలినట్లు రైతు వాపోయారు. వంగ పేరు నదీ పరివాహ ప్రాంతాన్ని పుట్టపర్తి ఆర్డిఓఆర్డీవో సువర్ణ, కొత్తచెరువు తాసిల్దార్ నీలకంఠారెడ్డి వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించారు. నదులను వాగులను దాటకుండా అప్రమత్తం చేయాలని వారు అధికారులకు సూచించారు. వంగ పేరు నది ఇరువైపులా రెవెన్యూ సిబ్బందిని కాపలాగా ఉంచారు. నది దాటడానికి ఎవరిని అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు.

## కనికరం లేదాయే..!

**- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పరీక్ష రాయనీయని వైనం**

**- విద్యార్థుల తీవ్ర ఆందోళన**

**- చక్రం తిప్పిన అనధికారిక అధికారి - సర్వత్ర విమర్శలు**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారుల తీరు తీవ్ర దుమారం లేపుతోంది. డిఎంఐటీ విద్యార్థులను పరీక్షలను రాసేందుకు అనుమతించకపోవడంతో వారు మరోసారి తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అధికారుల తీరుపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో రేడియాలజీ విభాగంలోని ఒకరు అసోసియేట్ మరొకరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల మధ్య నెలకొన్న అనైక్యత కారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులతో పాటు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశానికి సంబంధించి అటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఇటు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చెందిన ఉన్నతాధికారులు కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆసుపత్రి వ్యవహారాన్ని రోడ్డుకు ఇర్చారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి సమస్యను తీసుకువెళ్దామని విద్యార్థులు వెళ్ళగా వారిని అనుమతిస్తామని చెప్పి మోసం చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడి నుంచి కళాశాలకు రావాలని వారితో తెలిపారు. కానీ మొత్తం వ్యవహారం పూర్తయిన తర్వాత మరోసారి తమ నీచపు వ్యవహారానికి తెర లేపారు అంటూ తీవ్ర స్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. చంటి బిడ్డతో విద్యార్థిని జడ్పీ హాలు వద్ద వేచి ఉన్న ఫోటోలు వైరల్ గా మారాయి.

**అనధికారిక అధికారి పైనే మొత్తం వ్యవహారం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఓ డేటా ఎంట్రీ ఆపరేటర్ విద్యార్థుల పట్ల తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వారితో ఇతర



వ్యవహారాలను నడుపుతూ మొత్తం వ్యవహారాన్ని చక్కబెటాడని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇతని వ్యవహారంపై ఇటు జిల్లా అటు రాష్ట్రస్థాయిలో విమర్శలు వచ్చిన నేపథ్యంలో అతనిపై చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తు న్నారని విమర్శిస్తున్నారు. అతని నుంచి వీరికి పెద్ద ఎత్తున నగదు అందిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్నతా ధికారులు అతని వ్యవహారంపై ఎలాంటి నోరు మెదపకుండా నిశ్శబ్దం గా ఉండడంతో అతని వ్యవహారంపై తీవ్ర విమర్శలు వినిపిస్తు న్నాయి. అనధికారికంగా డీజే నిర్వహించి అందులో విద్యార్థులను భాగస్వాములు చేసిన అధికార యంత్రాంగం మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దీంతో ఉన్నతాధికారులకు అతని నుంచి పెద్ద మొత్తంలో నగదు అందిందని విమర్శిస్తున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. తమ భవిష్యత్తును దెబ్బతీస్తే వారికి లభించేది ఏమిటంటే తీవ్రంగా విమర్శిస్తున్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రోహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్, అనంతపురం వారి ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్, అనంతపురము నందు గల ఆత్మకూరు మండలం, పీ. యాలేరు గ్రామం నందు రాబడిన సమాచారం మేరకు కర్ణాటక మద్యం నిల్వల పై దాడులు చేయుచుండగా పొన్నపాటి మనోహర రెడ్డి, వయస్సు : 37 పీ. యాలేరు గ్రామం, ఆత్మకూరు మండలం అను వ్యక్తి ఇంటి వద్ద గల ఖాళీ స్థలం నందు 24 కేసుల కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు (మొత్తం 2304 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు) స్వాదీనం చేసుకోవడం జరిగింది. విచారణలో స్వాధీన పరుచుకున్న పై కర్ణాటక మద్యం పొన్నపాటి మనోహర రెడ్డిది గా నిర్ధారణ అయినది. కావున ఆ వ్యక్తిని అరెస్టు చేసి కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు సీజ్ చేసి గౌరవ కోర్టుకు ప్రవేశపెట్టడమైందని ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ తెలిపారు. తదుపరి విచారణ లో భాగంగా కర్ణాటక రాష్ట్రం ఎక్కడ నుండి మద్యం సరఫరా అయిందన్న విషయం పై ఆరా తీస్తున్నాము అలాగే ఎలా సరఫరా అయిందన్న విషయం పై కూడా విచారణ చేస్తున్నాము. ఈ దాడుల్లో ఎస్.ఐ. జాకీర్, కృష్ణా రెడ్డి, జయనరసింహ, హెడ్ కానస్టేబుల్ శివ ప్రసాద్, భీముడు కానిస్టేబుల్ కృష్ణా నాయక్, నవీన్, ఎర్రి స్వామి పాల్గొన్నారు.

# వర్ష బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

**-పరిటాల శ్రీరామ్**
**-ధర్మవరం పట్టణంతో పాటు రూరల్ ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటన**



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారీ వర్షం కారణంగా ధర్మవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టం జరిగిన ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని పార్థసారథి నగర్, దుర్గా నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో శ్రీరామ్ పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ తో కలసి వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల చెట్లు కూలి ఇళ్లపై పడటంతో చాలా ఎక్కువ నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. మరోవైపు మగ్గం గుంతల్లోకి నీరు వచ్చి వేల రూపాయలు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం మండలం ఓబులనాయునిపల్లి గ్రామానికి చెందిన రైతు కొల్లా ఆదెప్ప భూమిలో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ మరియు స్తంభాలు రాత్రి కురిసిన వర్షానికి నేలకూలగా వాటిని పరిశీలించారు. విద్యుత్ అధికారులకు మాట్లాడి వాటిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. నడిమిగడ్డపల్లి గ్రామానికి చెందిన రైతు అప్పానాయక్ కు సంబంధించిన దాదాపు 5 ఎకరాల్లోని ద్రాక్ష తోట మరియు పంట కోసం ఉపయోగించే రాళ్లు మొత్తం పడిపోగా.. శ్రీరామ్ బాధిత రైతును పరామర్శించి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ధైర్యంగా ఉండాలని నష్టపరిహారం గురించి ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం చెరువు భారీ వర్షాలకు మరువ పారుతుండటంతో... అక్కడ స్థానిక టిడిపి నాయకులతో కలిసి గంగ పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ధర్మవరం చెరువు నిండడం సంతోషమే అయినప్పటికీ.. గత రాత్రి కురిసిన వర్షాలకు అపార నష్టం, ఆస్తి నష్టం వాటిలిందన్నారు. ధర్మవరం రూరల్ ప్రాంతంతో పాటు ముదిగుబ్బ ప్రాంతంలో పెద్ద ఎత్తున పంటలకు నష్టం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణంలో చేనేతలు కూడా పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. ఇప్పటికే కమిషనర్ సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేసి నష్టాన్ని అంచనా వేసే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇంకా వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిచే సుధాకర్, సంధా రాఘవ, పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, కొత్తపేట ఆది,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తే న్యాయ పోరాటం చేస్తాం

**-వైసిపి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరన్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పోలీసులు ఏకపక్షాగా వ్యవహారిస్తే న్యాయ పోరాటం చేస్తామని వైకాపా జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ అన్నారు. గోరంట్ల మండలంలోని గడ్డం తండాలో గత రెండు రోజుల క్రితం పెళ్ళిచేసుకుని ఊరేగింపుగా వెళుతుంటే టీడీపీ వారు ఫిర్యాదు చేస్తే అనవసంగా పోలీసులు అపారని ఇదెక్కడి న్యాయం అని పోలీసులను ప్రశ్నించారు. అలాగే ఆమె మాట్లాడుతూ ఈ విషయంపై ఎస్ఐ శ్రీనివాసులతో ఫోన్ ద్వారా విషయం తెలుసుకోవడానికి చేస్తే పోలీస్ స్టేషన్ కు రావాలని, నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారనీ, అలాగే ఎన్నికల ఫలితాల తర్వాత సర్పంచ్ పై దాడికి కూడా దిగారాని రోజురోజుకు పెనుగొండ నియోజకవర్గంలో సబితమ్మ చెప్పిందే పోలీసు అధికారులు కూడా పాటిస్తారని తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులపై కార్యకర్తలపై అనవసరంగా కేసులు నమోదు చేస్తే న్యాయ పోరాటాలు చేసి వారి ఆటలు సాగానియమని ఆమె హెచ్చరించారు. మంచి పరిపాలన అందించాలని అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే ప్రజల పక్షాన వైసిపి నాయకుల పక్షాన రోడ్డుపైకి వచ్చి పోరాటాలు చేస్తామన్నారు. పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీర నారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర జడ్పిటిసి ఉప సర్పంచ్ రాజారెడ్డి, పాలే జయరాం నాయక్, అగ్రి చేర్మెన్ పోతులరామకృష్ణారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, హిందూపురం ఇన్చార్జి దీపికా వేణు రెడ్డి, పెనుకొండ కన్వీనర్ మావటూరు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ వాసుదేవ నాయక్, వాసుదేవరెడ్డి, అరుణ్ రెడ్డి, గంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం చెరువును పరిశీలించిన చిలకం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో గత రెండు రోజులుగా రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు అనేక గ్రామాలు కూడా తీవ్రంగా నడిచిపోయాయి. సమాచారం అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వర్షపాతం, వల్ల నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పట్టణంలోని ధర్మారం చెరువుకు చేరుకొని అక్కడ పరిశీలించి చెరువు పూర్తిగా నిండడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెరువు పూర్తిగా నిండడం వల్ల కట్ట తెగితే ఊరికే ప్రమాదం వస్తుందని, తెగకుండా నీటిని పక్కకు మళ్ళించే విధంగా మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. తీవ్ర వర్షపాతం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేగాటిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల లేని ఇల్లు

## చందమామ లేని ఆకాశం ఒక్కటే..

**-ఆర్ డి టి ఏ టి ఎల్ పద్మావతి**

**రామగిరి మేజర్ న్యూస్:** ఆడపిల్లలేని ఇల్లు చందమామ లేని ఆకాశం ఒకటే అని ఆర్టిటిఎల్ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ డి టి ఏ టి ఎల్ పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఇంటి లోను వెన్నెల ల ఓ కూతురు ఉండాలని అపుడే ఆ ఇంటికి వెలుగు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, సురేష్, లక్ష్మి , వెంకటేష్, రామకృష్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.



## మరువకు ప్రత్యేక పూజలు

**– కుంటిమద్ది గ్రామ ప్రజలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కుంటిమద్ది గ్రామంలో కురిసిన వర్షాలకు చెరువు నిండి మరువ పారింది. చెరువు నిండిన ఆనందోత్సాహాలతో గ్రామ ప్రజలు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి పసుపు కుంకుమ సారి తీసుకెళ్లి గంగమ్మ ఒడిలోకి చేర్చారు. హిందూపురం పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షుడు రంగయ్య ,టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ధర్మవరం చెరువు నిండటం ఆనందంగా ఉంది..

**-గంగపూజలో వరదాపురంసూరి అభిమానులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం చెరువు నిండడం ఎంతో ఆనందంగా ఉందని అందుకు కారణం గత ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యానారాయణ చేపట్టిన కృషివల్లి ప్రస్తుతం సునాయసంగా చెరువు నిండి అవకాశం కలిగిందని సూరి అనుచరులు పేర్కొన్నారు. ధర్మవరం చెరువు మొదటి మరువ వద్ద గంగపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో ధర్మవరం చెరువు ముళ్లచెట్లు, వ్యర్థలతో నిరూపయోగం గా వున్న ధర్మవరం చెరువుని ధర్మవరం నియోజకవర్గం అప్పటి ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తన సొంత నిధులతో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ముళ్ల కంపలను వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. అప్పట్లో వరదాపురం సూరి కృషి ఫలితంగా నేడు ధర్మవరం చెరువు నిండదానికి మార్గం సుగుమమైందన్నారు. ఈ కార్యక్రమంలో సూరి అభిమానులు బొడగల గిరిధర్,నారాయణస్వామి యాదవ్ గంద మనేని నారాయణస్వామి, బొట్టు సీనా, రాజశేఖర్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన



**ధర్మవరం మేజర్ న్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు సీఐ నాగేం ద్రప్రసాద్ నిర్వహించారు. పోలీసు విది నిర్వహణలో అమరులైన పోలీసులు త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరనం పోలీస్ స్టేషన్లో బౌగోళికమ్యాప్, వైర్లెస్ సెట్, కేసు డైరీలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థుల నడవడిక విద్యార్థి దశలో ఏ విధంగా ఉండాలి, చెడు వైపు వెళ్లకుండా బాగా చదువుకోవాలని సీఐ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ గోపీకుమార్ పాల్గొన్నారు.

## రొద్దం పెద్దచెరువుకు పొంచి వున్న ముప్పు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం పెద్ద చెరువుకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు చేరింది. సోమవారం రాత్రి రొద్దం మండలంలో కురిసిన భారీ వర్షంతో తురకలపట్నం, పెడ్డిపల్లి, సానిపల్లి చెరువులు, మరువలు పారుతుండటంతో నిండుగా నీరు చేరి మరువ కొట్టుకుపోతుందేమోనని పెద్దకొడిపల్లి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రొద్దం మండలంలోనే రొద్దం పెద్ద చెరువు అతి పెద్దది, మరువ కొట్టుకు పోతే రెండు పంటలకు సరిపడా నీరు పెన్నా నదిలోకి వెళ్లిపోయే ప్రమాదం వుంది. మరువ క్రింది భాగం గతంలో పెద్ద పెద్ద బండరాళ్లు కొట్టుకోపోయాయి. దీంతో ప్రమాదం పొంచి వుంది. ఏ సమయాన ఏ ప్రమాదం జరుగునోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మరువ తెగితే సమీపంలోని కందుకూర్లపల్లి గ్రామానికి సైతం ప్రమాదమే. అధికారులు ప్రజాప్రతినిధులు ముదస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అలాగే రొద్దం పెద్ద చెరువు ఆయకట్టు సంఘము మాజీ అధ్యక్షులు నాగప్ప ఆవేదన వ్యక్తం చేసారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక, రుణసాయం.. మంత్రి హామీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అనుకోని ఉపద్రవం సంభవించిన ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా జీవనోపాధి కల్పిస్తున్న మూగ జీవాలను కోల్పోయిన గొర్రెల కాపరి రామ్మోహన్ కుటుంబానికి సత్వరమే ప్రభుత్వ సాయంతో పాటు కోల్పోయిన ఉపాధి తిరిగి కల్పించడానికి ప్రభుత్వం తరపున రుణ సాయం కల్పించి ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫోన్ ద్వారా బాధ్యత కుటుంబానికి హామీ ఇచ్చారు. మండల పరిధిలోని పొడరాళ్లపల్లెకి చెందిన కాపరి రామ్మోహన్ సోమవారం రాత్రి ఇంటి సమీపంలోనే గూడు క్రింద ఉంచిన 32 మేక గొర్రె పిల్లలు మంగళవారం తెల్లవారుజామున భారీ శబ్దాలతో ఉరుములు మెరుపులతో వచ్చిన వర్షం కారణంగా అక్కడికక్కడే మృతి చెందగా, సుమారు రూ.2 లక్షలు వరకు నష్టపోవడం జరిగిందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే బాధిత కుటుంబాన్ని ఎంపీపీ పరామర్శించారు. సంఘటన వివరాలు, సంభవించిన నష్టం గురించి వివరాలు ఎంపీపీ తెలుసుకున్నారు. అక్కడికక్కడే మంత్రి దృష్టికి తీసుకొని రాగా స్పందించిన మంత్రి బాధిత కుటుంబానికి సాయం అందించడానికి కలెక్టర్ కు ఆదేశించారని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, బండి మల్లికార్జున, రాము విఆర్ఓ కుల్లాయప్ప, వైద్యాధికారి రామేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దూర ప్రాంతాల బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

## – డిపో మేనేజర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏ.పీ.ఎస్.ఆర్టీసీ హిందూపురం డిపో నందు చాలాకాలంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఇందులో ప్రధానంగా ఏకపక్షంగా తీసివేసిన బెంగళూరు సర్వీసులు, పావగడ, నంద్యాల, చెక్పోస్ట్ ,కడప, బళ్ళారి సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని, డిపోలో ఉన్న అన్ని బస్సుల కండిషన్లు మెరుగు పరచాలని, గ్యారేజీ కార్మికులకు సరైన టూల్స్ మరియు మెటీరియల్స్ సకాలంలో సప్లై చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఏ డి సి షఫ్లింగ్లు వెంటనే చేయాలని, అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న ఏ. డి సి జూనియర్ అసిస్టెంట్, డ్రైవర్, కండక్టర్ల, పోస్టులు వెంటనే పూర్తి చేయాలని డ్రైవర్ కు ఉన్న తిరుపతి వన్ మ్యాన్ సర్వీసులను వెంటనే రద్దుచేసి, డబల్ డ్రైవర్లను వేయాలని, డ్రైవర్, కండక్టర్లకు డ్యూటీ చాటును వెంటనే క్రొత్తగా వేసి, అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ కిరణ్ కుమార్, రాజారెడ్డి, టీఎస్ నాథ్ తిప్పారెడ్డి, షబ్బీర్, విజయలక్ష్మి, ఎస్ పి ఎం భాష, మారుతి, క్రిష్టప్ప వక్కల రాజా తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధాన్యపు దుకాణాల త్రాసుల పరిశీలన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని చౌక ధాన్య దుకాణాల త్రాసులను తూనికలు కొలతల శాఖ అధికారులు మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో పరిశీలించారు. ప్రతి ఏడాది త్రాసులకు స్టాంపింగ్ వేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల వ్యాప్తంగా కలిగిన 60 చౌక ధాన్యపు దుకాణాల త్రాసులకు ముద్రలు వేశారు. ఈ సందర్భంగా తూనికల కొలత అధికారి ఎండి గౌస్ ,మెకానిక్ నటరాజు పర్యవేక్షణలో వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా తూకాలవిషయంలో ప్రజలకు అసౌకర్యాలు కలిగించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన డీలర్లకు సూచించారు. వాటి పనితీరును తరచు పర్యవేక్షించాలని కోరారు. వాటి పనితీరును పరిశీలించారు.

# మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపాల్టీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవా రం టౌన్ ప్లానింగ్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కదిరి మున్సిపాలిటీ లో పని చేస్తూ మరణించిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, ఎక్స్గ్రేషియా చెల్లించాలి. కార్మికులకు పరికరాలు, పనిముట్లు, తోపుడు బండ్లు, పరకలు, మాస్కులు, గ్లౌజులు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, తిరుపాల్, జనార్ధన, రాజేష్, చిన్న కృష్ణ, రామంజులు, లక్ష్మన్న, సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం ప్రజలకు ఉపయోగకరం

## – జిల్లా టిడిపి అధ్యక్షుడు అంజనప్ప



హిందూపురం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో దృఢ సంకల్పంతో అమల పరుస్తున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని సభ్యత్వం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం టిడిపి సభ్యత్వం కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సభ్యత్వ ఇన్చార్జులు, నియోజకవర్గం టిడిపి బూత్ కన్వీనర్లు,క్లస్టర్ ఇంచార్జిలు,అనుబంధ సంఘాల సభ్యులు,టిడిపి కన్వీనర్లు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తొలత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. జరిగిన కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయానికి అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు నియోజకవర్గంలో విరివిగా సభ్యత్వ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. సాధారణ సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదంలో వికలాంగులైన ప్రమాదంలో మృతి చెందిన సాధారణంగా మృతి చెందిన ఆ కుటుంబానికి టిడిపి అండగా నిలిచి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇందులో ప్రధానంగా సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాద వశాత్తు మృతి చెందితే 5 లక్షలు సాధారణంగా మృతిచెందితే రూ .2లక్షల బాధిత కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, తెలుగుదేశం నాయకులు పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్, రూరల్ మండల కన్వీనర్ అశ్వర్థ నారాయణ ,బేవనహల్లి ఆనంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పరిమళ, మాజీ జెడ్పిటిసి రామాంజనమ్మ, మాజీ కౌన్సిలర్ భాస్కర్, నియోజకవర్గ వ్యాప్తంగా కన్వీనర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెూం మంత్రిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: విజయవాడ సచివాలయంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ సందర్భంగా జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ, రాయలసీమ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మి నారాయణమాదిగ, సత్యసాయి జిల్లాఅధ్యక్షుడు గంగాద్రి మాదిగ,సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి గొల్లాపురం గంగాధరప్ప మాదిగ, మండల అధ్యక్షుడుకరెంట్ గోవిందు మాదిగతదితరులురాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాల అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోతుల లక్ష్మీనరసింహులుకు టీడీపీ నేతల సత్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్, ఎర్త్ మూవర్స్ కార్యాలయంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులును టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, బీసీ సెల్ నగర అధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి కొన్నేళ్లుగా పని చేస్తూ పార్టీ బలోపేతం దిశగా కృషిచేసిన పోతుల లక్ష్మీనరసింహులుకు తెలుగుదేశం పార్టీ గుర్తించి పద్మశాలి డైరెక్టర్గా నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. అలాగే తెలుగుదేశం పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి ఆదుకుంటుందని తెలియజేస్తూ.. పోతుల లక్ష్మీనరసింహులు మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పురం ఏపీఎస్ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## – ఎన్ఎంయు డిపో కమిటీ



**హిందూపురం మేజర్ న్యూస్:-ఏ.పీ.ఎస్.ఆర్టీసీ** హిందూపురం డిపో నందు చాలాకాలంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ శ్రీకాంత్ కి వినతి పత్రం అందజేశారు. ఇందులో ప్రధానంగా ఏకపక్షంగా తీసివేసిన బెంగళూరు సర్వీసులు, పావగడ, నంద్యాల, చెక్పోస్ట్ ,కడప, బళ్ళారి సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని, డిపోలో ఉన్న అన్ని బస్సుల కండిషన్లు మెరుగు పరచాలని, గ్యారేజీ కార్మికులకు సరైన టూల్స్ మరియు మెటీరియల్స్ సకాలంలో సప్లై చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఏ డి సి షఫ్లింగ్లు వెంటనే చేయాలని, అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న ఏ. డి సి జూనియర్ అసిస్టెంట్, డ్రైవర్, కండక్టర్ల, పోస్టులు వెంటనే పూర్తి చేయాలని డ్రైవర్ కి లో ఉన్న తిరుపతి వన్ మ్యాన్ సర్వీసులను వెంటనే రద్దుచేసి, డబల్ డ్రైవర్లను వేయాలని, డ్రైవర్ , కండక్టర్లకు డ్యూటీ చాటును వెంటనే క్రొత్తగా వేసి, అమలు చేయాలని, సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ కిరణ్ కుమార్ ,రాజారెడ్డి, టీఎస్ నాథ్ తిప్పారెడ్డి ,షబ్బీర్ ,విజయలక్ష్మి, ఎస్ పి ఎం భాష, మారుతి, క్రిష్టప్ప వక్కల రాజా, పాల్గొన్నారు.

# భారీ వర్షానికి భారీగా దెబ్బ తిన్న పంటలు

లేపాక్షి, మేజర్ న్యూస్ : సోమవారం కురిసిన భారీ వర్షానికి మండల వ్యాప్తంగా సుమారుగా 70.2లిమిటెడ్ ల వర్షపాతం నమోదయిందని భారీ వర్షం సందర్భంగా మండలంలోని వారి మొక్కజొన్న వేరుశనగ పంటలు భారీగా దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు. ఏమైనా దానా తుఫాన్ ఎఫెక్ట్ వల్ల రైతులు ఆరుగాలం పండించి చేతికి వచ్చే సమయంలో చేతికందకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం నుంచి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మండల వ్యాప్తంగా ఉన్న రైతులు కోరారు.



# అక్కినేని నాగార్జునకు విమానాశ్రయంలో ఘన స్వాగతం.

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సినీ హీరో అక్కినేని నాగార్జునకు పుట్టపర్తి విమానాశ్రయంలో జిల్లా అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఘన స్వాగతం పలికారు.ఆనంతపురంలో జ్యువెలరీ షాప్ ప్రారంభోత్సవానికి వెళ్లేందుకు హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి మంగళవారం ఉదయం చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆయనను విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా తయారు చేయించిన మెమొంటోను నాగార్జునకు బాహుకరించారు. గతంలో ఏ ఎస్పి మీలో ఎవరు కోటీశ్వరుడు, కార్యక్రమంలో పాల్గొని రూ.12.50 లక్షలను ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు గెలుచు కొని నాగార్జున చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. నాగార్జునకు అదనపు ఎస్పి అభిమాని కూడా తను పని చేసే గడ్డపై నాగార్జున అడుగు పెడుతున్నాడన్న విషయం తెలుసుకుని అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు



ప్రత్యక్షంగా కలుసుకొని పలకరించారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు తిరిగి అదే విమానంలో నాగార్జున హైదరాబాద్కు బయలు దేరి వెళ్లారు.

# నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి : కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో డ్వామా, డిఆర్డిఏ, జిల్లా పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్,స్కిల్ డెవలప్మెంట్, గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యం లో వికసిత్ ఆంధ్ర 2047 వంద రోజుల్లో చేపట్టే పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు వేగవంతం చేయడంతో పాటు పనిదినాలు జనరేట్ అయ్యేలా అధికారులు చర్యలు తిసుకోవాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థా యిలో చేపట్టిన పనులను వంద శాతం పనులు పూర్తి చేయాలన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్2047 యాక్షన్ ప్లాన్ అనుగుణంగా పనులు చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి



ట్యాంకులకు క్లోరినేషన్ పనులు ఈనెల 24 నాటికి పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల మరమత్తు పనులు పూర్తిచేసి వినియోగంలో తీసుకురావాలన్నారు. ఎస్ డబ్ల్యూపిసి నిర్మాణాలను డివిజన్, మండలాల వారీగా నివేదికలు అందజేయా లని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఆగస్టు నెలలో మడకశిర నియోజక వర్గంలోని కే గుండుమల్ల నందు ప్రజా వేదిక సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ప్రజలకు ఇచ్చిన హామీలను వేగవంతం చేయాలని పంచాయ తీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని, వికసిత్ ఆంధ్ర-2047 స్లయిడ్లను అనుసరించాలాన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్ని పనులను ఒక వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ , స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యూనిట్లకు సంబంధించిన అర్హుల జాబితా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్పీ ఈ మల్లికా ర్జునప్ప, ఎస్పీ ఈ పంచాయతీ రాజ్ మురళీకృష్ణ, డిపిఓ, సమత, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

## అధిక వర్షాలు ఉన్నందున ప్రజలందరూ
# అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

**- అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాగ్రత్తలు తీసుకోండి**

**- పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వి.రత్న**



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో రానున్న నాలుగు రోజుల్లో కురవనున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు, కెనాల్ వంకలు నిండి ప్రవహించే నీటి ప్రవాహం వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ సూచించారు. రానున్న నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అందుకోసం అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రాత్రి కురిసిన వర్షాల కారణంగా కియా సమీపంలోని ప్రధాన రహదారి, శెట్టిపల్లి వద్ద, గుడిబండ సమీపంలోని చిగుతూరి చెరువు, కొత్తచెరువు మండలంలోని మర కుంటపల్లి కొడపగాని పల్లి బ్రిడ్జి, సికేపల్లి మండలంలోని వెల్దుర్తి చిన్నపరెడ్డిపల్లి, బత్తలపల్లి మండలంలోని పోట్లమర్రి, వేల్పుమడుగు, సంఘాలపల్లి, కనగానపల్లి మండలంలోని ముక్తాపురం ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయాలు కలిగాయని మళ్లీ వర్షాలు ఉన్నందున ప్రజలతో పాటు వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలియజేశారు. అదేవిధంగా కర్ణాటక ప్రాంతంలోని పరగోడు నిండి పొర్లుతున్నందున చిలమత్తూరు, లేపాక్షి, గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, కేసాపురం, కనుముక్కల, చిత్రావతి సమీప ప్రాంతాలలో ముందస్తుగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాతబడిన నివాసాల్లో ఉండే వారిని గుర్తించి అన్ని జాగ్రత్తలు తీసుకొని సురక్షమైన ప్రాంతంలో ఉండే విధంగా చూడాలన్నారు. లోతట్టు చెరువులు వంకల సమీప ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## జిల్లాలోని చెరువుల సామర్థ్యాన్ని అంచనా వేయండి

**- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : జిల్లాలోని చెరువుల సామర్థ్యాన్ని అంచనా వేయడంపై అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుక్కరాయసముద్రంలోని అనంతసాగరం చెరువు మరువను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం సాయంత్రం బుక్కరాయ సముద్రం వద్దగల అనంతసాగరం చెరువులో మరువ పారే ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. చెరువు యొక్క సామర్థ్యం, పై ప్రాంతాల నుంచి నీరు చేరే అవకాశం ఎంత ఉంది, తదితర అంశాలను మైనర్ ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఎప్పటికప్పుడు చెరువు సామర్థ్యాన్ని అంచనా వేస్తూ ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుం డా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి అంశాన్ని అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తూ, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికా రులకు తెలియజేస్తూ సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్‌చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మళ్ళీ చోరీ..

**- కొనసాగుతున్న చోరీల పరంపర - చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

**- పట్టించుకునే వారే కరువయ్యారు..**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మళ్లీ చోరీ జరిగింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం ప్రజల తాకిడి జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ చోరీలు మాత్రం ఆగడం లేదు. ఈసారి ఏకంగా పీడియాట్రిక్ ఐసియు వార్డులో




విధులు నిర్వహిస్తున్న హౌస్ సర్జన్ డాక్టర్ మిలిత కు సంబంధించిన సెల్ ఫోన్ ను చాకచక్యంగా తస్కరించారు. రోగులకు సేవలు చేస్తున్న సమయంలో అక్కడికి వచ్చిన గుర్తు తెలియని దుండగులు ఆమె ఫోన్ ను ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఆసుపత్రి పరిధిలో నిత్యం ఇలాంటి దొంగతనాలు జరగడం పరిపాటిగా మారింది. దొంగతనాలు జరుగుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదు. ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికారులు అటు పోలీసులు కూడా ఏమీ చేయలేని దుర్భరమైన పరిస్థితి నెలకొంది. దీంతో రోజువారీగా సెల్ ఫోన్ ద్విచక్ర వాహనాలు వాహనాలకు సంబంధించిన బ్యాటరీల దొంగలు ఇతర విలువైన వస్తువులను ఎత్తుకెళ్లే వారి పరంపర మాత్రం ఆగడం లేదు. ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన రాగి పైప్ లైన్ సైతం దొంగలు ఎత్తుకెళ్లిన అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా చోరీల అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని రోగులు వారి సహాయకులు కోరుతున్నారు.

# సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం

-ఏకపక్షంగా అభివృద్ధి పనులు చేస్తున్నారనేది అవాస్తవం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ ప్రమీల మూర్తి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. అయితే సోమవారం మధ్యాహ్నం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించగా సభ్యులు కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో నరేంద్ర కుమార్ ప్రకటించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి కోరం కంటే ఎక్కువ సభ్యులు హాజరయ్యారు. దీంతో మండల సర్వసభ్య సమావేశం అన్ని శాఖల సమీక్షలతో సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రమీల మూర్తి మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో ఏకపక్షంగా కొంతమందికే వర్కులు ఇస్తున్నారని మిగతా సభ్యులకు వర్కులు ఇవ్వలేదని, అందుకే ఎంపిటిసి సభ్యులు సమావేశానికి రాలేదని వస్తున్నావు ఆరోపణలు అవాస్తవమని, వర్కుల విషయంలో అందరితో కలసి నిర్ణయం తీసుకొని అందరూ చేసుకొనేలా




సహకరిస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి జయరాం నాయక్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మమ్మ, ఎంపీడీవో నరేంద్ర కుమార్, తహశీల్దార్ మారుతి, ఏఓ సూర్య నారాయణ, సీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రజకులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు నరసింహులు.



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రజకులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ పట్టణములోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ మహేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రజక వృత్తి దారుల సమైక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నరసింహులు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, రజకులకు కాలిని ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఒక ధోబి ఘాటు తో పాటు కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. మా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. తదుపరి ధర్నా కార్యక్రమాన్ని కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాము, పోతులయ్య, ముత్యాలు, రాము, ప్రకాష్, సి. రాము, మహిళలు ముత్యాలమ్మ, మంజుల ,సుగుణ, రేణుక, మస్తానమ్మ, చెన్నమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్యాయత్నం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని లోనికోటకు చెందిన బాబాఫక్రుద్దీన్ అనే యువకుడు అప్పుల బాదతో మంగళవారం ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు...బాబా ఫక్రుద్దీన్ బైకు మెకానిక్ పనిచేస్తున్నాడు. అయితే అప్పుల అధికమై స్మశాన వాటిక వద్ద అధిక మోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. అటువైపు వెళ్తున్న గమనించి బాబాఫక్రుద్దీన్ ను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎంఈఓకు గాయాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని పాలసముద్రం గ్రామంలో ప్రతిభ పాఠశాల వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యాశాఖ అధికారి-2 గోపాల్ కు గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. గోరంట్ల పట్టణంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అనంతరం తిరుగు ప్రయాణంలో హిందూపురంకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా పాలసముద్రం గ్రామంలోని ప్రవేటు పాఠశాల వద్ద ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనం పోవడంతో అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో ఆయన గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

## నేడే నర్సింగ్
# అసోసియేషన్ ఎన్నిక

-నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఎన్నికలు
-ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్
-ఓటింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ ఫలితాల వెల్లడి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ బుధవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఓటింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 9 విభాగాలకు సంబంధించి 20 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వారిలో ఒక అధ్యక్ష, ఒక ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్ తో పాటుగా ఐదు మంది ఈసీ మెంబర్లను ఈ ఎన్నికల ద్వారా ఎన్నుకోనున్నారు. గత ప్రభుత్వ హయాంలో నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించకుండా వాయిదా వేయడంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ ఎన్నికలలో నమూనా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అభ్యర్థుల పేరు ఎదుట ఉన్న స్థానంలో వారికి టిక్ ద్వారా ఎన్నికను చేయనున్నారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు,




ప్రధాన కార్యదర్శి, ట్రెజరర్ లకు ఒక ఓటు, ఐదు మంది ఈసీ మెంబర్లకు ఓటును వేయాల్సి ఉంది. ఇప్పటికే ప్రచార ప్రక్రియను ఆయా కేడర్ల లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రేపు జరిగే ఎన్నికలు ఫలితాలలో వారి భవితవ్యం తేలనుంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 246 మంది ఓటర్లు ఉన్నారు. వీరు 9మంది నర్సింగ్ అసోసియేషన్ సభ్యులను ఎన్నుకోనున్నారు.

# సమగ్ర సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడి సాధ్యం

-రైతులు పశు బీమా సద్వినియోగం చేసుకోండి
- వెటర్నరీ డాక్టర్ శ్రీవిద్య

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పంటల సాగు సమయంలో మందుల పిచికారి తగ్గించి సమగ్ర సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని వ్యాసాపురం, నేరమెట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శుభకర్, మండల పశువైద్యాధికారిని డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతులను ప్రోత్సహించడమే పొలం పిలుస్తుంది కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం కంది పంటలో శనగపచ్చ పురుగు నివారణకు ఉధృతిని బట్టి ఒకటి నుంచి రెండు గ్రాముల ఇమాముక్టిన్ బెంజోయట్ ను ఒక లీటర్ నీటిలో కలిపి వాడాలని, అధిక పూత, పిందెలకు గ్రోత్ ప్రమోటర్స్ వాడాలని, పొటాషియం నైట్రేట్ 1 నుంచి 1.5 గ్రాము ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల మొక్క సమాంతరంగా పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. మొక్కజొన్నలో కంకి, గింజ ఎదుగుదలకు 2 గ్రా బోరాన్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని ఏవో రైతులకు అవగాహన కల్పించారు. వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ గోకులం షెడ్లు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక ఎకరం పొలంలో మేత గడ్డిని రెండేళ్ల పాటు పెంచుకుంటే రూ 90 వేలు ప్రభుత్వం ద్వారా సమకూరుతుందని గుర్తు



చేశారు. ఆవులు, ఎద్దులు, ఇతర పశువులు ఉన్న రైతులు ఒక్కొక్క పశువుకి రూ.450లు చొప్పున ఏడాదికి భీమ కట్టుకోవడం వల్ల అనారోగ్యం తో పశువు చనిపోతే ప్రతి పశువుకి రూ.30వేల బీమా వర్తిస్తుందని తెలిపారు. అధిక వర్షాభావ పరిస్థితుల్లో పశువులలో ఏర్పడి పలు రకాల వ్యాధుల పట్ల రైతుల్లో నెలకొన్న సందేహాలను వెటర్నరీ డాక్టర్ శ్రీవిద్య నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది కె. వన్నప్ప, కె. గంగాధర్ వ్యాసాపురం ఉపసర్పంచ్ గిరి, ఉమేష్, వన్నూరు స్వామి, రామదాసు, నెరమెట్ల గ్రామ రైతులు భీమప్ప, జగన్నాథ్, శ్రీధర్ రెడ్డి, కె రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వే రద్దు కోరుతూ
# తహసిల్దార్‌కు వినతి పత్రం

- గంగవరం రైతులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో రీ సర్వే కి సంబందించిన గ్రామ సభ మంగళవారం నిర్వహించడం జరిగింది. తహసిల్దార్ షర్మిలకు భూ రీసర్వే రద్దు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన సమగ్ర భూ సర్వే తప్పులు తడుక రీ సర్వే ద్వారా తాత ముత్తాతల కాలం నుంచి ఉన్న హద్దు సర్వే రాళ్ల ప్రకారం సాగులో ఉన్నాము. భూ హక్కు భూ రక్ష చట్టం ద్వారా జరిగిన రీ సర్వే ద్వారా గ్రామంలో అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య గొడవల తప్ప మరొక ప్రయోజనం లేదు. గత ప్రభుత్వంలో చేసిన రీ సర్వే ద్వారా భూములు పొలం గట్లు నెంబర్ రాళ్లు పూర్వకాలం నుంచి ఉన్న వాటిని కాకుండా పూర్తిగా సాగులో ఉన్న భూమి రైతుల పొలం గట్ల స్వరూపం పూర్తిగా మారిపోతుంది. రైతు వాస్తవ విస్తీర్ణం కన్నా రీ సర్వే ద్వారా రైతుకు ఎకరానికి మూడు నుంచి ఐదు సెంట్లు భూమి రికార్డు నుంచి తగ్గించడం జరుగుతుంది. తప్పులు తడుక రీ సర్వే మరియు సర్వే రాళ్లు పుడించడం ద్వారా పొలం గట్ల విషయంలో గొడవలు ఏర్పడుతున్నాయి. దీనివలన ప్రజలు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రీసర్వే కొలతలకు



ఒప్పుకొని రైతుల భూములను మొత్తం జాయింట్ పెట్టడం జరిగింది. దీనివలన రైతులు బ్యాంకు లోన్ మరియు రెన్యువల్ విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. గవర్నమెంట్ వారు సబ్సిడీలో ఇచ్చే డ్రిప్పు కూడా రైతులు పొందలేకపోతున్నారు. కావున దయచేసి గంగవరం గ్రామ రైతుల తరపున మేము కోరుకునేది ఒకటే ఈ సర్వే ను పూర్తిగా రద్దు చేసి పాత పద్ధతిలో ఉన్న భూముల రికార్డులను కొనసాగించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు హరికృష్ణ, రంగనాయకులు, చత్రాగుడి, శివ, జగ్గు, పవన్ , కురుబ ఎర్రిస్వామి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై మాట్లాడితే

# వ్యక్తిగత విమర్శలు చేస్తారా?

**– నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా రైతాంగ సమస్యలు ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీ నేతగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే వాటికి సమాధానం ఇవ్వకుండా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తారా అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ల తీరుపై మేయర్ మహమ్మద్ వసీం సలీం ధ్వజమెత్తారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం నగర మేయర్ మహమ్మద్ వసీం, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,నరసింహులు లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం, మాట్లాడుతూ 4 సార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన అనంత వెంకటరామిరెడ్డికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందన్నారు.రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో రైతాంగం అధిక వర్షాలతో పంటలు పూర్తిగా నష్టపోవడమే కాకుండా ఎరువులు అందుబాటులో లేకపోవడం,రబీకి అవసరమైన విత్తనాల ధరలు విపరీతంగా పెరగడం,తుంగభద్ర, హంద్రీనీవా ల ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు రాకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులుగా అనంత వెంకటరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారన్నారు.అయితే వీటిపై సమాదానం చెప్పకుండా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ లు వారి నాయకులు చంద్రబాబు నాయుడు తరహాలో డైవర్ట్ పాలిటిక్స్ చేయడం సిగ్గుచేటన్నారు.టీడీపీ నేతల ఇసుక, మద్యం దందాలు ఈనాడు ఆంధ్రజ్యోతి అన్ని పత్రికలోనూ ప్రతి రోజు వస్తున్నాయి కదా ముందు వారికి సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఆర్బికే వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు గుమ్మం వద్దకే విత్తనాలు ఎరువులు అందించారని,పంటల బీమా ప్రభుత్వమే చెల్లించి పంట నష్టపోయిన రైతులకు భీమా అందించారని,గిట్టుబాటు ధర కల్పించారని, ప్రతి యేటా రైతు భరోసా అందించి రైతులకు అండగా నిలిచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ అందక,ఎరువులు, విత్తనాలు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. జిల్లాకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు వస్తున్నాయి అంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చలువ నాటి ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, నాటి మంత్రి రఘువీరారెడ్డి కృషి వల్ల మాత్రమే సాధ్యమైందన్నారు.నేడు తుంగభద్ర, శ్రీశైలం జలాశయాలు పొంగిపొర్లుతున్నా వాటిని పూర్తిస్థాయిలో జిల్లాకు తీసుకురాకుండా ఇసుక, మద్యం ఆదాయం కోసం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు దృష్టి సారించారని విమర్శించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ మద్యనిషేదం కోసం కృషి చేస్తే నేడు తాగినోళ్ళకు త్రాగినంత అన్న రీతిలో రూ.99 కే మద్యాన్ని అందిస్తున్నారని విమర్శించారు.అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని 4 నెలల పాలనలోనే 74 మంది చిన్నారులు, విద్యార్థినులు, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, అకృత్యాలు జరగడమే నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని ఆయన సూచించారు.

కార్పొరేటర్ సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ఏమైంది,ఆగస్టు లో కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఏమేరకు నష్టం వాటిల్లిందనే అంచనాలు వేశారు,ఖరీఫ్ నష్టపోయారు కనీసం రబీకి అయినా విత్తనాలు, ఎరువులు అందించండి అని జిల్లా ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తప్పేముందన్నారు. జలయజ్ఞం ద్వారా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కృషితో కృష్ణా జలాలు జిల్లాకు తీసుకురావడంలో అనంత వెంకటరామిరెడ్డి కృషి ఎంతో ఉందని నిన్న మాట్లాడిన నేతలు బహుశా అప్పట్లో రాజకీయాలలో కూడా వచ్చి ఉండరన్నారు. అనంతపురం నగర అభిరుద్ధికి 4నెలల పాలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏమి చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కార్పొరేటర్ నరసింహులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పింఛన్లు పంపిణీ తప్పా ఏమి చేశారో చెప్పాలన్నారు.మద్యం దుకాణాలలో తన ప్రమేయం లేదని మా కార్యకర్తలు బెదిరించారేమో అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడటం సరికాదని తన కోసం కష్టపడ్డ కార్యకర్తలపై నిందవేసిన అతని నైజం ఏమిటో టీడీపీ కార్యకర్తలు కూడా తెలుసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు విమర్శలు మాని నగర అభిరుద్ధిపై దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, కమల్ భూషణ్,అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు రామచంద్ర,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల సంఖ్యను పెంచండి

**– కో–ఆర్డినేటర్లకు ఏసీ గోవింద నాయక్ ఆదేశం**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల సంఖ్యను గతం కంటే ఎక్కువగా పెంచాలని విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ ఆదేశించారు. మంగళవారం నగరంలో పొట్టి శ్రీరాములు స్కూల్ లో ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీ మాట్లాడుతూ... ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఏపీ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని, ఇప్పటివరకు 2300 అడ్మిషన్లు అయ్యాయన్నారు. గత ఏడాది లో 3400 అడ్మిషన్లు అయ్యాయని, ఈసారి గతం కంటే ఎక్కువ అడ్మిషన్లు 5 వేలకు పెంచాలని ఆదేశించారు. అడ్మిషన్ సంఖ్యను పెంచడానికి ఈనెల 25వ తేదీ వరకు ఎలాంటి అపరాధం రుసుం లేకుండా అడ్మిషన్లు పొందవచ్చు అన్నారు. అంతేకాకుండా ఈ నెల 26వ తేదీ నుండి 29 వరకు రూ.200 అపరాధ రుసుం తో గడువు ఉందన్నారు, అలాగే ఈ నెల 30 నుండి 31వ తేదీ వరకు అపరాధ రుసుం రూ.500 తో అడ్మిషన్లు పొందడానికి చివరి అవకాశం ఉందన్నారు. కావున ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పెంచడానికి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పదో తరగతిలో చేరడానికి 14 సంవత్సరాలు నిండిన వారు, ఇంటర్మీడియట్ లో చేరడానికి పదవ తరగతి పాస్ అయి 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు. కావున ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు సమాచారం కోసం ఏపీ ఓపెన్ స్కూల్ వెబ్సైట్ లేదా మీకు సమీపంలోని ఏ.ఐ. సెంటర్ లను సంప్రదించి వివరాలు పొందాలన్నారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ పొందిన అభ్యాసకులకు పిసిపి తరగతులు నిర్వహించడానికి వచ్చే వారం నుండి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కోఆర్డినేటర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ విభాగం సిబ్బంది ఖాన్, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## ఇండీగ్యాప్ ధ్రువీకరణ ద్వారా నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు, అధిక మార్కెటింగ్ సదుపాయం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని వెలిచెలమల గ్రామంలోని పోమేనాయక్ ఉత్తమ పంటల యాజమా న్య పద్ధతులు, వేరుశనగ పంట ధ్రువీక రణలో భాగంగా మంగళ వారం ఎక్టర్నల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ .రవి సందర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి కంపెనీ వారితో ఒప్పందం చేసుకున్న 5 మంది రైతులు వేరుశనగ కాయల నమూనాలను వారి పొలాలకు వెళ్లి రైతుల సమక్షంలో పరిశీలించారు. డాక్టర్ రవి మాట్లాడుతూ ఈ పథకం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యత పెంపుదల, వ్యవసాయ కూలీల ఆరోగ్యం, వారి భద్రత ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంపొందించడం, తక్కువ పెట్టుబడి తో రైతులకు అధిక గిట్టుబాటు ధర కల్పించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఉత్పత్తిదారులు కంపెనీలతో ఒప్పందం చేసుకున్న రైతులు సమక్షంలో వేరుసెనగ నమూనాలను సేకరించారు. ఇలా సేకరించిన నమూనా లో పురుగు మందులు, ఎరువుల అవశేషాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవడానికి బెంగళూరులో పరీక్ష కేంద్రానికి పంపి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, టెక్నికల్ అడ్వైజర్ ( మండల వ్యవసాయ అధికారి) లక్ష్మీ ప్రియ, గ్రామ రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 24న నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ..

**నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట రంగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్టీసీ శ్రీనివాసులు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2023–24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు నవంబర్ 24వ తేదీన స్థానిక జయమనెమ్మ కళ్యాణ మండపంలో ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేయనున్నట్లు నాయీ బ్రాహ్మణ ఉద్యోగ సాంస్కృతిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్టీసీ ఎం. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక జయమనెమ్మ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 480, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 520 మార్కులు పైబడి సాధించిన వారు అర్హులు అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 850, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించినవారు నవంబర్ 15వ తేదీ లోపు ఎం శ్రీనివాసులు ఆర్టీసీ, డోర్ నెంబర్ 18/1/406 వేణుగోపాల్ నగర్, పాతూరు అనంతపురం చిరునామాకు దరఖాస్తులను పంపించాలన్నారు. ఇతర వివరాలకు 9440501463, 9441222874 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని నాయీ బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా గౌరవ సలహాదారులు శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, జిల్లా కార్యదర్శి శివశంకర్, జిల్లా కోశాధికారి నాగరాజు, నాయకులు జెవి రమణ, బీసీ వరదరాజులు, శివయ్య, ఎక్సైజ్ నరసింహులు, కరెంట్ రామాంజనేయులు, ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# హామీని నిలబెట్టుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టినగతే కూటమి ప్రభుత్వానికి తప్పదు

**- ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పొరేషన్లకు సబ్సిడి రుణాలు వెంటనే విడుదల చేయాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ - జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేతివృత్తిదారుల సమాఖ్య ధర్నా**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు కూటమి నాయకులు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ,బీసీ కార్పొరేషన్లను పునరుద్ధరించి నిధులు కేటాయించి సబ్సిడి రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని.... హామీని నిలబెట్టుకోకపోతే గత వైసీపీ ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ హెచ్చరించారు. ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా బిసి సంక్షేమ కార్యాలయం వద్ద ఏపీ చేతివృత్తి దారుల సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న 28 రకాలపైగా ఉన్న చేతి వృత్తిదారులు ప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వార్గలకు చెందినవారే అన్నారు. తరతరాలుగా ఎంతో వృత్తి నైపుణ్యంతో సమాజానికి తమ వృత్తుల ద్వారా సేవలందిస్తున్నప్పటికీ చిన్న చూపు చూస్తూ ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. నాయి బ్రాహ్మణులు,రజకులు చేస్తున్నటువంటి వృత్తిని ఇతర కులస్తులు సెలూన్ షాపులు, డ్రై క్లీనింగ్ నిర్వహిస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చేతివృత్తి దారుల సమస్యలపై చేస్తున్న పోరాటానికి సిపిఐ జిల్లా సమితి మద్దతు




ఉంటుందని తెలియజేశారు. అనంతరం కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గోవిందురాజులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సి.లింగమయ్య, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోతులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సివి రామకృష్ణ, నాయకులు నాగప్ప, కె.రామాంజినేయులు, గోవిందురా జులు, ఆనంద్, రామాంజినేయులు, నార్పల నారాయణప్ప, శ్రీనివాసులు, రంగయ్య సంజీవులు చిన్న నారాయణస్వామి లక్ష్మీనారాయణ సి నాగరాజు పెద్దన్న ఆదినారాయణ ఈశ్వరయ్య, లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాపిడో టూవీలర్స్,ఆటోలపై చర్యలు తీసుకోండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆటోడ్రైవర్ల ఉపాధిని దెబ్బతిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రాపిడో టూవీలర్స్, ఆటోలపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఏ.మల్లికార్జున, సీఐటీయూ నగర అధ్యక్షులు వెంకట నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని ఆటో యూనియన్ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లికార్జున, వెంకటనారాయణ మాట్లాడుతూ ర్యాపిడో ఆటో, బైక్ వల్ల స్టాండ్ల వద్ద ఉన్న ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, రాపిడో ఓలా ఉబర్ యాప్ ల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఈ సంస్థల వారు విచ్చలవిడిగా యాప్ లో ఆన్లైన్ బుకింగ్ ఏర్పాటు చేశారన్నారు. తక్షణమే రాపిడో ఆన్లైన్ బుకింగ్ ను ఆపాలని డిమాండ్ చేశారు. లింకు లింకు ద్వారా ఇచ్చే ఈ సర్వీస్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. అర్ధరాత్రి టూ వీలర్ రాపిడో ఆన్లైన్ బుకింగ్ చేసుకోవడం ద్వారా ఆడపిల్లలకు రక్షణ



లేకుండా పోయే అవకాశం ఉందన్నారు. జిల్లాలో రాపిడో టూవీలర్ బైక్స్, ఆటోల ఆన్లైన్ బుకింగ్ రద్దు కోసం జిల్లాలోని ఆటో యూనియన్ యూనియన్లను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు రాజు, కృష్ణానాయక్, జి.దుర్గా ప్రసాద్,జి.సురేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి స్టేడియం పరిధిలోగల లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవరు బయటికి రాకూడదు

**- రామకృష్ణ కాలనీ, పరిసర ప్రాంతాల్లోని స్కూల్స్, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటన**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్ :భారీ వర్షాల వల్ల నీరు వస్తున్నాడంతో నగరంలోని ఆర్డిటి పరిసర ప్రాంతాల పరిధిలోని రామకృష్ణ కాలనీ, పరిసర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవరు బయటికి రాకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సూచించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లో భారీ వర్షాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ఆర్డిటి స్టేడియం పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఎవరు కూడా బయటికి రాకూడదన్నారు. నగరంలోని రామకృష్ణ కాలనీ, పరిసర ప్రాంతాలలోని స్కూల్స్, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకల కింద ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.



## ఉద్యోగులకు రావాల్సిన బకాయిలపై క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించాలి..

**- గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఈనెల 23న జరగనున్న రాష్ట్ర కాబినెట్ మీటింగ్ సమావేశంలో ఉద్యోగుల కు రావలసిన బకాయలపై చర్చించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అన్నారు. అందులో పి ఆర్ సి కమిటీ వ్యవస్థీకరణ , మధ్యంతర బృతి, సిపిఎస్ రద్దు అంశాలను, చాలా వరకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను



అజెండాలో చేర్చి చర్చించి ఉద్యోగ ఉపాధ్యాయులకు తీపికబురు అందిస్తారని గిరిజన ఉపాధ్యా య సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య మరియు డెగావత్ రవీంద్రనాథ్ ప్రభుత్వానికి విన్నవించారు. ఇవాళ 11వ పిఆర్సి ముగిసిపోయి 14 నెలలు గడుస్తున్నా ఎటువంటి అతీగతీ లేదు కావున సత్వరమే ఉద్యోగులకు మేలు కలిగే విధంగా జరుగుతుందని ఎదురుచూస్తున్నామన్నారు. నేడు ప్రభుత్వం తీసుకునే క్యాబినెట్ అంశాలలో వెంటనే అభ్యంతర భృతి, సిపిఎస్ రద్దు కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఓపిఎస్ ఇచ్చే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఉద్యోగులకు రావలసిన పాత బకాయిల పై కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని డెగావత్ రవీంద్రనాథ్ కోరారు.

## ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలకు మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

లేపాక్షి, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలోని మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు నాలుగవ విడత అడ్మిషన్ ప్రక్రియను చేపట్టామని సత్యసాయి జిల్లా ప్రిన్సిపాల్ /కన్వీనర్ వీ. రాఘవరెడ్డి తెలియజేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోగా ఐటిఐ.ఎపి.జిఓవి.ఐఎన్ వెబ్సైట్లో వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న కళాశాలకు వెళ్లి ఒరిజినల్ సర్టిఫికెట్లను ఈ నెల 27వ తేది సాయంత్రం 5గంటలకు వెరిఫై చేయించుకోవాలని తెలియజేశారు. ఆన్లైన్లో వెరిఫై చేయించుకున్న వారి పేర్లు మాత్రమే కౌన్సిలింగ్ అర్హులని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 28వ తేదీన, ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో 30వ తేదీన కౌన్సిలింగ్ జరుగుతుందని తెలియజేశారు. దరఖాస్తు చివరి తేది 28-10-2024. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9440285629, 9490445744, 9030423481కు సంప్రదించాలన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేములపాడు గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల యందు మంగళవారం రాయలచెరువు గ్రామానికి చెందిన మాదాల సంజీవరాయుడు కుమారుడు మాదాల నవీన్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వేములపాడు యందు చదివే విద్యార్థులకు పదివేల రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరి కుటుంబానికి అండగా ఉంటాం : మనోహర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భారీ వర్షం ఉరు ములు మెరుపులతో కూడిన శబ్దాల కార ణంగా సుమారు రెండు లక్షల రూపా యలు విలువ చేసి 32 మేక గొర్రె పిల్లలను కోల్పోయిన పొడ రాళ్ల పల్లికి చెందిన రామ్మో హన్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రభుత్వ సాయం అందించడా నికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, టిడిపి హిందూపురం పార్ల మెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత తెలిపారు. సంఘటన సమా చారం అందుకున్న మనోహర్, హేమల తలు బాధిత కుటుం బాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబానికి ప్రభు త్వం నుండి అందా ల్సిన సాయం అందిం చడానికి కృషి చేస్తామన్నారు. బాధితుల నుండి సంఘటన వివరా లను, నష్టం గురించి తెలుసుకొని వారి కుటుంబాన్నికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వ్యవ సాయ కూలీల జీవనం సాగిస్తున్న మనోహర్ లక్షలాది రూపాయలు అప్పుచేసి మేకల పెంపకాన్ని చేపట్టాడని సోమవారం రాత్రి మేక గొర్రె పిల్లలను ఇంటి సమీపంలోని గూడులో ఉంచారని మంగళవారం తెల్లవారుజామున మేక పిల్లలకు పాలు పట్టడానికి రాగా అన్ని మృతి చెంది ఉండగా గమనించారన్నారు. ఈ విషయాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఫలితాలు శ్రీరామ్ బాల్య కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధితునికి సత్వరమే న్యాయం జరిగేలా తగు చర్యలు తీసు కోవాలని ఆదేశం చారని ఈ సంఘట నపై సమగ్ర నివేదిక రూపొందించాలని డిటి నారాయణ స్వామి, పశు వైద్యాధికారి రామేశ్వ రరావుకు తెలియజేశారన్నారు. అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా బాధ్యతలకు ప్రభుత్వ సహాయం అందించ డానికి తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, వెంకట్, కరుణాకర్, నారాయ ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమం,అభివృద్ధికి నిధులు వెంటనే కేటాయించాలి -ఇన్సాఫ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మైనారిటిల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఇన్సాఫ్ నగర సమితి గౌరవ అధ్యక్షులు అల్లీపీరా, అధ్యక్షులు చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శి సూఫీ ఖజా హుస్సేన్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మైనారిటీ హాస్టళ్ల నిర్మాణం, మసీదుల మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనం, ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య లాంటి సంక్షేమ కార్యక్రమాలు సత్వరమే అమలు పరచాలని ముఖ్య మంత్రి చంద్ర బాబును వారు కోరారు.



# వరదలో చిక్కుకున్న కుటుంబాన్ని కాపాడిన పోలీసులు

## – వరదనీటి ఉధృతి వల్ల ప్రాణ భయంతో మిద్దె ఎక్కిన కుటుంబాన్ని కాపాడిన అనంతపురం పోలీసులు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎగువ ప్రాంతాలలో నిన్న రాత్రి కురిసిన వానతో పండమేరు వంకకు భారీగా వరద నీరు చేరింది. అర్ధరాత్రి స్థానిక టి.వి.టవర్ శివారు ప్రాంతంలోని ఇళ్ల మధ్యలోకి వరద నీరు చేరింది. దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రాణ భయంతో మిద్దెపైకి ఎక్కిన కుటుంబం. జిల్లా ఎస్పీ పి.జగదీష్ సమాచారం అందిన వెంటనే ఆకుటుంబాన్ని కాపాడాలని ఆదేశాలు జారీ చేశారు. టి.వి.టవర్ శివారు ప్రాంతానికి చేరుకున్న అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన్ టౌన్ ఎస్సై శ్రీనివాస్ సిబ్బంది పోలీసు బృందాలతో పాటు రంగంలోకి దిగిన అగ్నిమాపక శాఖ అధికారి లింగమయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు వరద నీటి ఉధృతికి భయపడి మిద్దె పైన ఉండటాన్ని గమనించి రెండు నిచ్చెనలను జాయింట్ చేసి వారిని సురక్షితంగా తీసుకొచ్చిన వన్ టౌన్ పోలీసులు %ద% ఫైర్ విభాగం సిబ్బంది. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, వన్ టౌన్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బందిని మరియు ఫైర్ విభాగం సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# పదివేల క్యూసెక్కుల నీరు పెంచుతామన్న సీఎం హామీని నెరవేర్చాలి

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామ్ భూపాల్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదివేల క్యూసెక్కుల నీరు పెంచుతామని ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాం భూపాల్ డిమాండ్ చేశారు. ఉరవకొండలోని స్థానిక నాయకులుతో పాటు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, శ్రీనివాసులుతో కలిసి సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హంద్రీనీవా పంట కాలవల గురించి స్పందించి ఇరిగేషన్ ఎస్ఈతో పాటు జిల్లా అధికారులతో కలిసి సంబంధిత పనులకు అంచనాల సిద్ధం చేయాలని చెప్పడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తో పాటు మెయిన్ కాలువ వెడల్పుపై దృష్టి సారించాలన్నారు. జిల్లాకు అదనపు నీరు తీసుకునే ఒకే ఒక వనరు హంద్రీనీవా అని గుర్తు చేశారు. తుంగభద్రా నుంచి జిల్లాకు వచ్చే నీరు తక్కువగా ఉంటుందని ఇప్పటికే కర్ణాటకలో లైనింగ్ పని పూర్తయినందున అదనపు నీరు వచ్చే అవకాశం లేదు. హంద్రీనీవా నీరు మాత్రమే దిక్కు అవుతున్నందున వెంటనే హంద్రీ నీవా కాలువను వెడల్పు చేసే పని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు పామిడి బహిరంగ సభలో చంద్రబాబునాయుడు చెప్పినట్లు పదివేల క్యూసెక్కులు జిల్లాకు నీరు తెచ్చుకున్నట్లయితే 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయవచ్చు అన్నారు. అంతేకాకుండా మన జిల్లాకు పక్కనున్న కర్నూల్, చిత్తూరు జిల్లాలకు కూడా సాగునీరు అందించవచ్చన్నారు. గత వైసిపి ప్రభుత్వం 20201లో 6300 క్యూసెక్కులు కాల్వ వెడల్పుకు నీరు పెంచుతామని జీవో ఇచ్చారు కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అనంత జిల్లాకు ఆర్థిక శాఖ మంత్రి పదవి దక్కలేదని ఇప్పుడు ఆ పదవి అనంత జిల్లా ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ దక్కడంతో జిల్లాలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎక్కువ అవకాశం ఉందనే జిల్లా ప్రజలలో ఆశలు అంచనాలు ఎక్కువయ్యాయన్నారు. రాయలసీమ జిల్లా రిటైర్డ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో 6300 క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి సంబంధించి కాలువలకు వెడల్పు పెంచకుండా కేవలం లైనింగ్ వేస్తున్నట్లు సమాచారం వినిపిస్తుందని ఇదే జరిగితే జిల్లా ప్రజలకు,రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అనంతపురం జిల్లా ప్రజలను రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులు కంటే పాలకులపైనే ఎక్కువగా ఉందన్నారు. గత వారం రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురవడంతో చెరువులు కుంటలు తెగిపోయి పంటలతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాప్తాడు మండల పరిధిలోని ఎం బండమీద పల్లి చెరువు తెగిపోవడంతో దాదాపు 300 ఎకరాలలో తోటలు పంట పొలాలు నేలకొరిగి రైతులు నష్టపోయినట్లు తెలిపారు. వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలను ప్రదర్శించుకోవడానికి వాటి మరమ్మతులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉరవకొండ మండల పరిధిలోని బుదగవి చెరువు కట్ట పునర్నించి తెలుగులో ఉన్న మట్టి తొలగించి ఎత్తు పెంచాలన్నారు. జొన్న, వేరుశనగ, మిర్చి, మొక్కజొన్న పంటలకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2023లో గత ప్రభుత్వం కరువు మండలాల ప్రకటించింది కానీ సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉరవకొండ కన్వీనర్ మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు సీనప్ప, రామాంజనేయులు నాయక్, మురళి, వెంకటేశులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే గ్రామ సభల ధ్యేయం



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలో నిర్వ హిస్తున్న గ్రామ రెవె న్యూ రీ సర్వే గ్రామ సభల ముఖ్య ఉద్దేశం భూ సమస్యల పరిష్కారమై ననే నల్లమాడ తహసిల్దార్ రంగనాయకులు పేర్కొన్నారు. మంగళ వారం గోపేపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహిం చారు. ముఖ్యంగా రీ సర్వే జరిగిన గ్రామా లలో అనేక భూ సమస్యలు రైతుల వద్ద నుంచి వినతి పత్రాల రూపంలో వస్తున్నాయని వాటిని పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ రీ సర్వే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలలో రైతుల వద్ద నుంచి వస్తున్న అర్జీలు తీసుకుని వాటి పరిష్కారానికి సర్వేయర్, వీఆర్వోల పరిశీలించి వచ్చిన వినతులను ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు వాటి పరిష్కా రానికి చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆప్స్ మా కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులుగా ఆదిశేషారెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ ఆదిశేషారెడ్డి ఆప్స్ మా కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా అమా సుల్లా, కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా కార్తీక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కదిరి డివిజన్ అధ్యక్షుడు ఆదిశేషారెడ్డి మాట్లాడుతూ నాకు నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామకానికి సహాయ సహకారాలు అందించిన ప్రైవేటు కళాశాల కరస్పాండెం ట్లకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. నా బాధ్యతలు శక్తి వంచన లేకుండా ప్రైవేటు, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల పరిధిలోని ఏ.నారాయణపురం, నాగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయాధికారులు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జె.శశికళ రైతులకు వేరుశెనగ, కంది, వరి పంటల్లో తెగుళ్ళ సోకినప్పుడు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. అనంతరం రైతులకు మట్టి పరీక్ష నమూనా ఫలితాల కార్డులు, కౌలు రైతుకార్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి అధికారులు ,సెరికల్చర్ అధికారి ఓబులేసు ,వెటర్నరీ అసిస్టెంట్ ,మురళీకృష్ణ ,రైతు సేవ కేంద్రం సహాయకులు నాగలత తదితరులు పాల్గొన్నారు.

# డైటీషియన్ బాధ్యతల స్వీకరణ

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బాధ్యతల స్వీకరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డైటీషియన్ గా బాల నరసింహులు బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 16వ తేదీన విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించిన పదోన్నతుల కౌన్సిలింగ్ లో ఆయనను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డైటీషియన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే కొండాపురం ఎంపీహెచ్ ఈవో గా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి కల్పించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని డైటీషియన్ గా నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని రాఘవేంద్ర కాలనీ వద్ద బుక్కరాయ సముద్రం మండలం కొట్టాలపల్లి కి చెందిన మల్లికార్జున (32) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసులు తెలిపిన మేరకు ఇలా ఉన్నాయి. కొట్టాలపల్లి కి చెందిన మల్లికార్జున, రఫీలు స్నేహితులు మల్లికార్జున అతని స్నేహితునికి పదివేల రూపాయలు అప్పు ఉన్నాడు. ఈ విషయంపై వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో వారు వాదులాడుకున్నారు. అనం తరం ఇద్దరు కలిసి టీ తాగారు. అనంతరం ఒక్కసారిగా మల్లికార్జున పడిపోయాడు. దీంతో గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా నడుచుకోవాలి



## - ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్: సచివాలయ ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో, బాధ్యతగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జేసీ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగస్తుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సచివాలయ ఉద్యోగుల పాత్ర ముఖ్యమన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత మీ అందరి పై అన్నారు. ప్రజలు సమస్యలపై వచ్చి, సచివాలయంలో అధికారులకు విన్నవించుకుంటే ఎలాంటి విసుగు చెందకుండా సమస్య పరిష్కరించే విధంగా నడుచుకోవాలి అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



సచివాలయ ఉద్యోగస్తులు సహకరిస్తే పట్టణం నందన వనం అవుతుంది

**- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

సచివాలయ ఉద్యోగస్తులు సహకరిస్తే తాడిపత్రి మున్సిపాలిటీ నందన వనంల మార్చగలమని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ అన్నారు. పట్టణ అభివృద్ధి సాధించడానికి సలహాలు ఏవైనా ఉంటే ఎవరైనా పంచుకోవచ్చని అన్నారు. ఒక సంవత్సరంలో పట్టణ రూపురేఖలు మార్చడానికి అన్ని విధాలుగా సంసిద్ధమవుతున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మీ యొక్క సచివాలయ పరిధిలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. నిబంధనలు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వారు చేయడం వల్లే గతంలో మున్సిపల్ భారతదేశంలోని నెంబర్ వన్ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా అధునాతనమైన వస్త్రధారణ కిట్లును పంపిణీ చేశారు. ఈ సమావేశంలో హాజరైన ప్రతి ఒక్కరికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## పిఆర్‌సి కమిటీ.. ఐఆర్ ప్రకటన.. సిపిఎస్ రద్దు..

# జీవో నెంబర్ 117 రద్దుపై క్యాబినెట్‌లో ఆమోదించాలి...

## - ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్ డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పిఆర్‌సి కమిటీ.. ఐ ఆర్ ప్రకటన.. సిపిఎస్ రద్దు.. జీవో నెంబర్ 117 రద్దు పై క్యాబినెట్ లో ఆమోదించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడారు. జరగనున్న క్యాబినెట్ సమావేశము లో ఉద్యోగ ఉపాధ్యాయులకు తీపి కబురు అందించాలన్నారు. 11వ పి ఆర్ సి ముగిసిపోయి 14 నెలలు గడుస్తున్నందున ఐ ఆర్ కోసం ఉద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఓ పి ఎస్ అమలు పై క్యాబినెట్ నిర్ణయం కోసం సిపిఎస్ బాధితులు ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామీణ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రభుత్వ పాఠశాల రంగాన్ని అతలాకుతలం చేస్తున్న జీవో నెంబర్ 117 ను తక్షణ రద్దుకై క్యాబినెట్ ఆమోదించాలని, తల్లికి వందనం పేరుతో ఇచ్చే ఆర్థిక లబ్దిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలన్నారు. 12 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఎస్ జి టి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ పరిగణించాలని, ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి విద్య హక్కు చట్టం మేరకు నిర్ణయించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ 1 నుండి 5వ తరగతి వరకూ సమాంతర భోదన మాధ్యమాల్లో ఉండేలా చూడాలని కోరారు. ప్రభుత్వం పై సమస్యల మీద స్పందించి క్యాబినెట్ ఆమోదంతో అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎఫ్ ఎల్ ఎన్ మీద రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమ కేంద్రాన్ని సందర్శించి ఉపాధ్యాయుల ఇబ్బందులను అవసరాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లి జరగబోవుచున్న కార్యక్రమాల్ని వాయిదా వేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి. నరసింహులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ ,జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రమణ ,సర్దార్ వలి , రామకృష్ణ ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ రుణాలు వెంటనే ఇవ్వాలి

## - బ్యాంకు ఎదుట ప్రజా సంఘాల నాయకులు ధర్నా



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో ఉన్న యూనియన్ బ్యాంక్ (ఆంధ్ర బ్యాంక్) వద్ద మంగళవారం ప్రజా సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కులవృత్తులు వారికి శిక్షణ పొందిన లబ్ధిదా రులకు ఒక లక్ష రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని, వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా యూనియన్ బ్యాంక్ సిబ్బంది లేరని సాకు తో కాలయాపన చేయ డంతో పాటు సరైన సమాధానాలు చెప్ప కుండా లబ్ధిదారులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరిస్తు న్నారన్నారు. వెంటనే లబ్ధిదారులకు మంజూరై నటువంటి డబ్బులు అందించా లన్నారు. లేని పక్షంలో లబ్ధిదారులతో బ్యాం కు ముందు విడతల వారీగా నిరసనలు తెలుపుతామన్నారు. అనంతరం రైతులకు వన్ బీతో క్రాప్ లోన్లు మంజూరు చేయాలని, వృద్ధులకు, వికలాంగు లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, తదితరు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీ నర్. తోపు పారేశు, రైతు సంఘం నాయ కుడు రమణ, గిరిజన సంఘం అధ్యక్షులు, ప్రసాద్ నాయక్, శ్రీనివాసులు, నరసింహులు, రమణ పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం నమోదుతో రికార్డ్ సృష్టించాలి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సూచనల ప్రకారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మంగళవారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక పట్టణంలో 7 స్టార్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సలహాదారులు డాక్టర్ సురేంద్ర కుమార్, సారథ్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న సభ్యత్వం కార్యక్రమం పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించి రాష్ట్రంలోనే ఎక్కువ శాతం సభ్యత్వం చేసిన వారిగా రికార్డు సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మండల, పట్టణ స్థాయి ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు, తెలుగు మహిళలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, వార్డు కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నల్లచెరువు సచివాలయం -2

# వెల్ఫర్‌కు నోటిసులు జారీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిదిలోని సచివాలయం 2 లో వెల్ఫర్ అస్సిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కాంత్ రెడ్డి కి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. డియల్ డివో పోలప్ప, ఎంపీడీఓ రఘునాథ గుప్తా ఈ నెల 15 న సచివాలయం 2 ను తనిఖీ నిర్వహించారు. విధుల్లో లేకుండా విషయంను గమనించి క్రమ శిక్షణ చర్యలు కింద నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. విధుల్లో చేరినప్పటి నుంచి పలు నోటీసులు అందుకున్న ఆ వెల్ఫర్ తీరులో మార్పు లేదని, ఇటువంటి నోటీసులు చాలా చూశానని, ఏమి అవుతుందో చూద్దాం అని తోటి సిబ్బంది తో అన్నట్లు సమాచారం. విధుల్లో చేరిన మొద ట్లో పించన్లు నగదు కాజేసినట్లు కూడా ఆయన పై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి కైన ఉన్నత అధికారులు వెల్ఫర్ పై చర్యలు తీసుకుంటారా? లేదా? అని ప్రజలు వేచి చూస్తున్నారు.

# కొట్టుకుపోయిన బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని సున్నంపల్లి గ్రామపంచాయతీ లో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీటి ప్రవాహం ఎక్కువై బ్రిడ్జి కొట్టుకుపోయింది. దీనితో మంగళవారం సర్పంచ్ తారా లక్ష్మీదేవి, అధికారులు కలిసి బ్రిడ్జి కొట్టుకుపోయిన ప్రాంతంలో రాకపోకల మట్టినితోని తాత్కాలిక మరమ్మ త్తులు చేపట్టారు. తాత్కాలిక పనులను ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పరిశీలించారు.



# రసవత్తరంగా వాలీబాల్ పోటీలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎస్‌జిఎఫ్ అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్ లో భాగంగా రెండవ రోజు బాలికల విభాగంలో పూల్ ఏ లో కడప రెండు మ్యాచ్లు గెలిచి పూల్ విన్నర్ గా ఒక మ్యాచ్ గెలిచిన ఈస్ట్ గోదావరి రన్నర్ గా అవతరించింది. పూల్ బి లో గుంటూరు విన్నర్ గా, వెస్ట్ గోదావరి రన్నర్ గా నిలిచాయి. పూల్ సీలో అనంతపురం రెండు మ్యాచ్లు గెలిచి పూలు విన్నర్ గా నిలిచింది. ఒక మ్యాచ్ గెలిచిన ప్రకాశం రన్నర్ గా నిలిచింది. అలాగే ఫ్లడ్ లైట్ల వెలుగులో మ్యాచులు చాలా రసవత్తరంగా జరగనున్న నేపథ్యంలో చూడడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో మ్యాచ్ లు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ వారు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మహిళ కార్మిక సంఘం ఎంపిక



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని మామిల్లకుంట క్రాస్ లో మంగళవారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ సమావేశంలో 9 మంది కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు కన్వీనర్ గా కురబ రమాదేవి, కో కన్వీనర్ గా ఎరుకల అరుణమ్మ, కురబ రామ్మూర్తి ,సాయి, సుధా, శుద్ధతోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ మాట్లాడుతూ రాబోవు కాలంలో వ్యవసాయ ఉపాధి కూలీల సమస్యల మీద పోరాడాలని, ప్రతి పేద కుటుంబానికి సాగుభూమి, ఇంటి స్థలం దక్కేల పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు సంఘం నిర్ణయాలకు మేరకు పోరాటాలు చేసి ప్రజలకు దగ్గర అయ్యేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## నూతన బలిజ సంరక్షణ సమితి కమిటీ ఏర్పాటు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండలంలోని బలిజ కులస్తుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన ప్రెసిడెంట్ గా కావేటి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా పెనుగోలు నరేష్ బాబు, సెక్రటరీగా హరికుమార్, జాయిం ట్ సెక్రెటరీగా సురేష్, ట్రెజరర్ గా నారాయణ స్వామి, గౌరవ అధ్య క్షులుగా దేగల వెంకట, గౌరవ ఉపాధ్యక్షులుగా గుర్రం కరుణాకర్, గౌరవ సలహాదారు లుగా బొగ్గు రాజశేఖర్, దేగల కిషోర్, గుర్రం జయ చంద్ర,కోణా చంద్రశే ఖర్,కార్యవర్గ సభ్యులుగా మల్లేపల్లి కిషోర్,హరి,రామస్వామి, మల్లికార్జున, పసుపులేటి గుణశేఖర్,జిటి జయశంకర్,రెడ్డప్ప కులదీప్, బత్తిన అశోక్, లను ఎన్నుకున్నారు. మండలం లోని బలిజల సంక్షేమం అభివృద్ధి కోసం నూతన కమిటీ చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## ఛాత్రాలయం విద్యార్థులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక కోవూరు నగర్ లోని ఎయిమ్ ఫర్ సేవ బాలుర ఛాత్రాలయంలో ట్రస్ట్ సభ్యులు సోదామణి, ప్రవాస భారతీయులు శ్రీనివాసులు పుట్టినరోజును పురస్కరించుకొని ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు నిత్యవసర వస్తువులు, వాటర్ బాటిల్స్, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి తెలిపారు. ఇక్కడ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో స్వామి, సత్యాత్మానంద, సౌదామణి, చక్రపాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లోటి గ్రామంలో పొలం పిలుస్తోంది..

### హాజరైన మండల వ్యవసాయధికారి తిమ్మప్ప

మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కల్లు మర్రి పంచాయతీ , ఎల్లోటి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప హాజరైనారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ,పలు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు ప్రధాన పంటలలో అంతరపంటలు వేసుకోవాలని తద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చునని ఆయన రైతులకు సూచించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి రైతులను ఆయన అడిగుతెలుకున్నారు.అనంతరం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల లో భాగంగా జీవామృతం తయారీ విధానాన్ని ఆయనకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వివరించారు.ఈ కార్యక్రమం లో కల్లు మర్రి సర్పంచ్ గంగమ్మ నాగరాజు,యూనిట్ ఇంచార్జీ చలపతి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.,

## దొడగట్టలో మూగజీవాలకు నట్టల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట గ్రామంలో మూగజీవాలైన గొర్రెలు, మేకలకు, ఉచితంగా వెటర్నరీ సిబ్బందితో కలిసి నట్టల నివారణ వేయించిన టిడిపి నాయకుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు . ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ఏ అవకాశాన్ని కూడా వదులుకోకుండా తమ గ్రామానికి గొర్రెలకు గాని మేకలకు ప్రభుత్వం నుంచి వచ్చే సహకారాన్ని వాళ్ల గొర్రెల యజమానులకు తెలియజేస్తూ, మూగజీవాలకు, ముందస్తులో భాగంగా ఎటువంటి రోగాల బారిన పడకుండా నట్టల నివారణ మందులు తాపించడం జరిగిందని వెటర్నరీ సిబ్బంది వెంకట్ రెడ్డి అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో గొర్రెల యజమానులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏవో



గార్లదిన్నె మేజర్ న్యూస్ : సోమవారం రోజున కురిసిన వర్షానికి దెబ్బతిన్నా పంటలను గార్లదిన్నె మండలం లో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ పరిశీలించారు. నిన్నటి రోజు 30ఎం ఎం వర్షం కురిసింది. ఎక్కువగా వరి - 122 ఎకరాలు, వేరుశనగ - 11 ఎకరాలు మరియు పత్తి- 22 ఎకరాలు పంటలు అలాగే మొత్తం 159 ఎకరాల కు 47 మంది రైతుల కు నష్టం వచ్చినట్టు ప్రాథమిక అంచన వేసారు. అలాగే ఈ పంట నమోదు చేయించుకొని నష్టపోయిన ప్రతి రైతు కి పంట నష్ట పరిహారం ఇస్తాము అని ఏవో తెలిపారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో అరుణోదయ యూత్ అసోసియేషన్ అధ్య క్షులు నాగమల్లు ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధు లకు దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా తహ సీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ రఘు నాథ్ గుప్తా, ఎస్సై మబ్బుల్ బాషా, హెచ్ ఎం విజయలక్ష్మి పాల్గొని వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అధికారులు మాట్లాడుతూ సేవా దృకృథంతో తో సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారిని అభినందిచారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

